RNI NO: TEL/TEL/2009/28544



# పీపుల్స్ డైరీ

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

సంపుటి : 18
సంచిక : 175
Vol : 18
Issue : 175

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

వరంగల్, మంగళవారం 8 సెప్టెంబర్ 2026
Warangal, Tuesday 8 September 2026

పేజీలు : 08
వెల రూ : 4-00

Pages : 08
Price : 4-00

WANTED
పీపుల్స్‌డైరీ
దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సెంటర్లు
◆ హనుమకొండ ◆ కరీంనగర్
◆ భూపాలపల్లి ◆ పెద్దపల్లి/రామగుండం
◆ జనగామ ◆ మహబూబాబాద్
◆ హైదరాబాద్ ◆ నిజామాబాద్
Cell : 9493019044
9618509859

www.epaper.
peoplesdairynews.com
www.peoplesdairynews.com

Published From Warangal : Circulated in Hyderabad, Rangareddy, Warangal, Khammam, Nalgonda, Medak, Karimnagar, Nizamabad & TG All Districts

## కోటి ఓట్లను తొలగించే కుట్ర

- ప్రతిఒక్కరు చెక్ చేసుకోండి...
- గ్రామాల నుంచి వలసవెళ్లిన వారికి నష్టం
- కొడంగల్‌లోనే 80 వేల ఓట్లు తీసిసే యత్నాలు
- సీఎం రేవంత్‌రెడ్డి సంచలన ఆరోపణలు

పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్)పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన తీవ్ర ఆరోపణలు ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఎస్ఐఆర్ పేరుతో వ్యతిరేక ఓట్లను తొలగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించిన సీఎం రేవంత్ రెడ్డి .. రాష్ట్రంలో ఏకంగా కోటి మంది ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని మండిపడ్డారు. ఓటర్ల జాబితాలో తమ పేర్లు ఉన్నాయా లేదా అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలని సూచించారు. సోమవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన



(మిగతా 2లో...)



## గులాబీ రగడ

| అసెంబ్లీ గేటు వద్ద ఉద్రిక్తత | బ్లాక్ టీషర్టులతో బీఆర్ఎస్ నేతల రాక | అడ్డుకున్న పోలీసులతో ఢీ అంటే ఢీ |
|---|---|---|
| బనియన్‌తో హరీష్‌రావు నిరసన | కేటీఆర్‌కు గాయాలు... హరీష్‌రావు అరెస్టు... | చీర లాగారని సునీత కన్నీరు |

### అసెంబ్లీలో స్పీకర్ కంటతడి

- మధుపై చర్యలకు సీఎం డిమాండ్
- ఆయన వ్యాఖ్యలను ఖండించిన మంత్రులు
- స్పీకర్‌కు ఎమ్మెల్యేలు, నాయకుల సంఘీభావం

2లో



పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ సమావేశాల ప్రారంభానికి ముందు అసెంబ్లీ ముందు ఉద్రిక్తత చోటు చేసుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన, హామీల అమలుపై నిరసనగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నల్ల టీషర్టులు ధరించి అసెంబ్లీకి రావడం అసలు ఘర్షణకు కారణం అయింది. నినాదాలు, ప్లకార్డులతో వచ్చిన బీఆర్ఎస్ సభ్యులను పోలీసులు అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అసెంబ్లీలోకి నల్ల టీషర్టులతో వెళ్లేందుకు అనుమతి లేదని పోలీసులు చెప్పడంతో హరీశ్‌రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

పోలీసుల తీరుకు నిరసనగా హరీశ్‌రావు బ్లాక్ టీషర్ట్ విప్పి (మిగతా 2లో...)



## రెచ్చిపోయిన తాతా మధు!

- స్పీకర్‌ను దూషించారంటూ కాంగ్రెస్ ఆరోపణ
- తీవ్ర ధుమారంరేపిన ఆయన వ్యాఖ్యలు
- సభ్యత్వం రద్దుచేయాలని కాంగ్రెస్ నేతల డిమాండ్

2లో



## బల్దియాలో బ్యాడ్ వర్కర్స్

| జీడబ్ల్యుఎంసీ పరిధిలో తాత్కాలిక సిబ్బంది | సంతకంతో సరి... విధులకు పంగ నామాలు | సమయానికి జీతాలు సిబ్బంది ఖాతాల్లో |
|---|---|---|
| ప్రజా ప్రతినిధుల వద్ద టైంపాస్... బల్దియాలో హాజరు | ఎవ్వరికిపడితే వారికి గుర్తింపు కార్డులు | మాజీ కార్పొరేటర్ కుటుంబాలు, పైరవీ దారులకు బల్దియా ఐడిలు? |

- గ్రేటర్ పరిధి వివిధ విభాగాల్లో పదుల సంఖ్యలో నకిలీలు
- అధికారుల అండదండలతో హాజరు కేటాయింపు
- శానిటేషన్, ఇంజనీరింగ్, వివిధ విభాగాల్లో విధులు
- హాజరు ఒకరిదైతే, విధుల్లో మరొకరు
- తాత్కాలిక ఉద్యోగుల జీతాలు పంచుకుంటున్న అధికారులు

2వ పేజీలో..





## 1/70 నీడలో కొత్త ప్రశ్నలు

వైద్యసేవలా... వ్యాపారమా?

- భారీ భవన నిర్మాణం వెనుక మర్మమేమిటి?
- 1/70 చట్ట పరిధిలో ఆసుపత్రి భవనం..
- గిరిజనుల బతుకుపై భారం మోపే నిర్మాణమా?
- అనుమతులపై తలెత్తుతున్న ప్రశ్నలు..
- రేపటి వైద్య ఖర్చులపైగిరిజనుల్లో ఆందోళన

2వ పేజీలో..

## వర్షాలకు బ్రేక్... ఉష్ణోగ్రతలు పీక్

- సెప్టెంబర్‌లోనూ ఉక్కిరిబిక్కిరి కావాల్సిందే
- సాధారణం కంటే ఎక్కువగా వేడి నమోదయ్యే ఛాన్స్
- పెరుగనున్న విద్యుత్ వినియోగం...
- తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణ పరిస్థితులు

పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లో భిన్నమైన వాతావరణ పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయి. ఎల్ నినో ఎఫెక్ట్‌తో ఓ వైపు వర్షాభావ పరిస్థితులు, మరోవైపు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వర్షాలు కురవాల్సిన సెప్టెంబర్ లోనూ ఇంకా రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. శని, ఆదివారాల్లో భానుడి ప్రతాపం తీవ్రంగా ఉంది. ప్రకాశం జిల్లా పొన్నలూరులో 39.6, చీమకుర్తిలో

(మిగతా 2లో...)



## అరణ్యంలో ఆదివాసీల గర్జన

- ఐటీడీఏలు సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ కొనసాగించాలి
- ఏజెన్సీలో ఆదివాసీలకు ఉద్యోగ అవకాశాలు 100% కల్పించాలి
- 1/70, పెసా, అటవీ హక్కుల చట్టాలకు లోబడే అధికారులు పని చేయాలి
- ఆదివాసీ నిరుద్యోగ యువతకు ఏజెన్సీ డీఎస్సీ నిర్వహించాలి
- ప్రభుత్వం స్పందించకపోతే లక్షమందితో ప్రగతి భవనం ముట్టడి చేస్తాం
- తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు డా. మైపతి అరుణ్ కుమార్

11వ పేజీలో..



## గ్యాస్ బుకింగ్స్‌పై గ్రామీణులకు ఊరట

45 రోజుల గడువు నుంచి 25 రోగులకు తగ్గింపు

పీపుల్స్‌డైరీ–న్యూఢిల్లీ : గ్రామాల్లో ఎల్పీజీ గ్యాస్ బుకింగ్స్‌పై కేంద్రం ఇవాళ ఊరట కల్పించే నిర్ణయం తీసుకుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటివరకూ ఎల్పీజీ రీఫిల్ బుకింగ్స్ కోసం అమల్లో ఉన్న 45 రోజుల గడువును తగ్గిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయాన్ని కేంద్ర పెట్రోలియం శాఖ సహాయమంత్రి సురేశ్ గోపీ వెల్లడించారు. ఈ నిర్ణయం తక్షణం అమల్లోకి వస్తుందని (మిగతా 2లో...)



# బల్దియాలో బ్యాడ్ వర్కర్స్

- జీడబ్ల్యుఎంసీ పరిధిలో తాత్కాలిక సిబ్బంది
- సంతకంతో సరి... విధులకు పంగ నామాలు
- సమయానికి జీతాలు సిబ్బంది ఖాతాల్లో
- ప్రజా ప్రతినిధుల వద్ద టైంపాస్... బల్దియాలో హాజరు
- ఎవ్వరికిపడితే వారికి గుర్తింపు కార్డులు
- మాజీ కార్పొరేటర్ కుటుంబాలు, పైరవీ దారులకు బల్దియా ఐడిలు?
- గ్రేటర్ పరిధి వివిధ విభాగాల్లో పదుల సంఖ్యలో నకిలీలు
- అధికారుల అండదండలతో హాజరు కేటాయింపు
- శానిటేషన్, ఇంజనీరింగ్, వివిధ విభాగాల్లో విధులు
- హాజరు ఒకరిదైతే, విధుల్లో మరొకరు
- తాత్కాలిక ఉద్యోగుల జీతాలు పంచుకుంటున్న అధికారులు

పీపుల్స్‌డైరీ ప్రతినిధి, వరంగల్




గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తాత్కాలిక సిబ్బందితో భారీ నష్టం జరిగే పరిస్థితులు కనిపిస్తున్నాయి. వివిధ విభాగాల్లో తాత్కాలిక సిబ్బందిగా విధులు నిర్వర్తిస్తున్న వారిపై బల్దియా లక్షల రూపాయల జీతాలు కేటాయిస్తూ అనవసరంగా నష్టపోతోంది. ఇందుకు సహకరించే అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తూ వారి జీతంలో సగం దోచేస్తున్నట్టు తెలిసింది. ఇక వివరాల్లోకి వెళితే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్యాలయంలో కాంట్రాక్ట్ పద్ధతిలో దాదాపు 450 మంది విధుల్లో ఉండాల్సిన వారు కనీసం సగం సిబ్బంది విధులకు గైర్హాజరు అవుతున్నట్టు సమాచారం. కేవలం హాజరుకే పరిమితమవుతూ విధులకు దుమ్మా కొడుతున్న వారిపై చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్నట్టు కానవస్తుంది. విధులకు హాజరయ్యే వారికి మాత్రం పని భారం పెంచుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి. శానిటేషన్, ఇంజనీరింగ్ వివిధ విభాగాల్లో ఇలాంటి అక్రమాలు జరుగుతున్నట్టు తెలుస్తుంది. ఇలా ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్, అధికారుల స్థాయి నుండి రాజకీయాల్లో పేరొందిన వ్యక్తుల వరకు పాన్ షాప్ మొదలు వాటర్ ప్లాంట్, షోరూంలలో పనులు చేసే వారికి సైతం బల్దియాలో విధులకు గుర్తింపు కార్డులు కేటాయించి మరీ బల్దియా ఆదాయానికి గండి కొడుతున్నట్టు తెల్సింది. అధికారులు సైతం వీరికి సహాయ సహకారాలు అందిస్తూ వచ్చే జీతంలో సగం వారికైతే సగం నకిలీ సిబ్బంది స్థానంలో వేరే వారు విధులు నిర్వర్తించేవారికి... ఇలా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆదాయాన్ని జీతాల రూపంలో కాజేస్తూ సొమ్ము చేసుకుంటున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఈ తతంగమంతా అధికారులకు తెలిసే జరుగుతున్నట్టు సమాచారం. అధికారులు సైతం వారి ఇంటి పనులకు ప్రత్యక్షంగానే వాడుతున్నట్టు వినికిడి. ఉన్నతాధికారులు, కమిషనర్ చొరవ తీసుకుని నకిలీ సిబంది పై చర్యలు తీసుకుని విధులు నిర్వర్తించే వారి పై పని భారం పడకుండా చూసి ఇలాంటి అరాచకాలకు చర్యలతో తెర దింపాలని వేడుకుంటున్నారు.



# 1/70 నీడలో కొత్త ప్రశ్నలు..

- భారీ భవన నిర్మాణం వెనుక మర్మమేమిటి?
- వైద్య సేవలా... వ్యాపారమా...?
- 1/70 చట్ట పరిధిలో ఆసుపత్రి భవనం..
- గిరిజనుల బతుకుపై భారం మోపే నిర్మాణమా?
- అనుమతులపై తలెత్తుతున్న ప్రశ్నలు..
- రేపటి వైద్య ఖర్చులపై గిరిజనుల్లో ఆందోళన



**మణుగూరు సెప్టెంబర్ 7 (పీపుల్స్ డైరీ) :** ఒకవైపు అభివృద్ధి పేరుతో భారీ భవనాలు నిర్మితమవుతుండగా.. మరోవైపు 1/70 చట్ట పరిధిలోని ప్రాంతంలో ఆసుపత్రి కోసం నిర్మిస్తున్న భవనంపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సాధారణ నివాస భవనం కాకుండా వైద్య సేవల కోసం వినియోగించనున్న ఈ నిర్మాణం భవిష్యత్తులో స్థానిక గిరిజన ప్రజలపై ఎలాంటి ప్రభావం చూపుతుందన్న చర్చ మొదలైంది.

ఇప్పటికే స్థానికంగా వైద్య సేవల కోసం ఒక్కో ఆపరేషన్‌కు సుమారు రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు ఖర్చవుతోందని ప్రజలు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో మరింత భారీ స్థాయిలో ఆసుపత్రి వసతులు, సదుపాయాలు ఏర్పడితే.. భవిష్యత్తులో చికిత్స, ఆపరేషన్లు, ఇతర వైద్య సేవల పేరుతో ఖర్చులు మరింత పెరిగే అవకాశం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

### గిరిజనులే ఎక్కువగా నష్టపోయే పరిస్థితి వస్తుందా?

మణుగూరు, పరిసర ప్రాంతాల్లో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు, ముఖ్యంగా గిరిజన కుటుంబాలు అనారోగ్య సమస్యలు ఎదురైనప్పుడు భారీ వైద్య ఖర్చులు భరించడం కష్టసాధ్యంగా మారుతోంది. రోజువారీ కూలి, చిన్నచిన్న ఉపాధి మార్గాలపై ఆధారపడే కుటుంబానికి రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు వైద్య ఖర్చే పెద్ద భారంగా మారితే.. అదే ఖర్చు భవిష్యత్తులో మరింత పెరిగితే పరిస్థితి ఏంటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

అభివృద్ధి అవసరమే.. కానీ ఆ అభివృద్ధి స్థానిక గిరిజనుల ఆర్థిక స్థితిని దెబ్బతీసేలా ఉండకూడదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పెద్ద భవనం నిర్మించడం మాత్రమే అభివృద్ధికి కొలమానం కాదని, అక్కడ అందించే వైద్య సేవలు సామాన్యులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు.

### అనుమతుల వ్యవహారమే ఇప్పుడు కీలకం

ఇప్పటికే భవన నిర్మాణానికి సంబంధించిన అనుమతి పత్రాలు సమర్పించాలని గ్రామపంచాయతీ అధికారులు సంబంధిత నిర్మాణదారులకు ఏడు రోజుల గడువుతో నోటీసు జారీ చేసినట్లు సమాచారం. ఆ గడువు పూర్తయినా అనుమతి పత్రాలు సమర్పించకపోతే.. అధికారులు తదుపరి ఏ చర్యలు తీసుకుంటారన్నది కీలకంగా మారింది. ముఖ్యంగా 1/70 చట్ట పరిధిలో నిర్మాణం జరుగుతున్నదనే అంశం నేపథ్యంలో, సంబంధిత భూమి, నిర్మాణానికి అవసరమైన అనుమతులు, భవన వినియోగం, వర్తించే చట్టపరమైన నిబంధనలు తదితర అంశాలను అధికారులు సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.

ఆసుపత్రి నిర్మాణం ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి ఉపయోగపడితే స్వాగతించాల్సిందే. కానీ వైద్యం అందుబాటులోకి రావడం కంటే వైద్యం ఖరీదైపోయే పరిస్థితి వస్తే దాని మొదటి ప్రభావం ఆర్థికంగా బలహీనమైన గిరిజన కుటుంబాలపైనే పడే ప్రమాదం ఉంది.

కాబట్టి అధికారులు కేవలం నిర్మాణ అనుమతులకే పరిమితం కాకుండా.. భవిష్యత్తులో స్థానిక ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, గిరిజనులపై అనవసరమైన ఆర్థిక భారం పడకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు. అభివృద్ధి పేరుతో భవనం ఎత్తు పెరగడం కాదు.. గిరిజన కుటుంబాల జీవన ప్రమాణం పెరగడమే నిజమైన అభివృద్ధి. ఈ నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, 1/70 చట్టం వర్తింపు, భవిష్యత్తులో ప్రజలకు అందే వైద్య సేవలు, వాటి ధరలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

# గులాబీ రగడ...

(మొదటి పేజీ తరువాయి)

బనియన్‌తో అసెంబ్లీలోకి వెళ్లేందుకు ప్రయత్నం చేశారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేక్ సహా పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా ఇదే విధంగా టీషర్టులు విప్పి నిరసన తెలిపారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. అసెంబ్లీ మెయిన్ గేటు వద్ద హరీశ్‌రావును అరెస్ట్ చేయడంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ క్రమంలోనే నల్ల టీషర్ట్ ధరించి అసెంబ్లీకి రావడంపై పోలీసులు అభ్యంతరం చెప్పడాన్ని హరీశ్‌రావు ప్రశ్నించారు. రాహుల్ గాంధీ టీషర్ట్ ధరించి పార్లమెంట్‌కు వెళ్తే తప్పు లేనప్పుడు.. తాము నల్ల టీషర్టులు వేసుకుని నిరసన తెలపడం ఎందుకు తప్పని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం తమ నిరసనను అడ్డుకుంటోందని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు.

ఇక.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్.. పోలీసుల తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పోలీసులు డ్యూటీ చేయండి, కానీ అతి చేయకండి అంటూ వ్యాఖ్యలు చేశారు. 2 ఏళ్లలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని.. వార్నింగ్ ఇచ్చారు. పోలీసులతో వాగ్వాదంలో తనకు అయిన గాయాలను.. మీడియాకు కేటీఆర్ చూపించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వ తీరుపై తీవ్రంగా మండిపడ్డారు.

మరోవైపు.. అసెంబ్లీ మెయిన్ గేటు వద్ద చోటుచేసుకున్న పరిణామాలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు తమతో అమానుషంగా ప్రవర్తించారని ఆరోపించారు. తన చీర పట్టుకుని లాగేశారని.. బూటు కాళ్లతో తొక్కారని ఆమె కన్నీళ్లు పెట్టుకున్నారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల కూడా పోలీసులు తీరును మార్చుకోవాలని ఆమె మండిపడ్డారు.

మరోవైపు మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి అసెంబ్లీ మెయిన్ గేటు వద్ద అస్వస్థతకు గురై కిందపడిపోయారు. కొద్దిసేపు ఆయన స్పృహ కోల్పోయినట్లు బీఆర్ఎస్ నేతలు తెలిపారు. దీంతో అక్కడ ఉన్న పార్టీ నేతలు, కార్యకర్తల్లో ఆందోళన నెలకొంది. ఆయన తన కాలికి అయిన గాయాన్ని కూడా మీడియాకు చూపించారు.





# రెచ్చిపోయిన తాతా మధు!

- స్పీకర్‌ను దూషించారంటూ కాంగ్రెస్ ఆరోపణ
- తీవ్ర ధుమారంరేపిన ఆయన వ్యాఖ్యలు
- సభ్యత్వం రద్దుచేయాలని కాంగ్రెస్ నేతల డిమాండ్



పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ సమావేశాల ప్రారంభం నేపథ్యంలో అసెంబ్లీ గేటు వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు బ్లాక్ టీషర్ట్‌లు ధరించి రావడం తీవ్ర వాగ్వాదానికి కారణమైంది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు వ్యవహారం రాజకీయంగా తీవ్ర దుమారం రేపింది. ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ నల్ల టీషర్ట్ ధరించి అసెంబ్లీలోకి వెళ్లేందుకు ఆయన ప్రయత్నించగా.. పోలీసులు అడ్డుకున్నారు.

ఈ క్రమంలో పోలీసులతో తాతా మధుకు వాగ్వాదం జరిగినట్లు తెలుస్తోంది. తన ప్యాంటు లాగారని ఆరోపిస్తూ ఎమ్మెల్సీ తాతా మధు పోలీసులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇదే సమయంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై కూడా ఎమ్మెల్సీ తాతా మధు తీవ్ర వ్యాఖ్యలు చేసినట్లు అధికార పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. స్పీకర్‌ను ఉద్దేశించి బూతు పదజాలం ఉపయోగించడాన్ని కాంగ్రెస్ సభ్యులు తీవ్రంగా ఖండించారు. శాసనసభ స్పీకర్ పదవికి గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ తాతా మధు బూతులు తిట్టిన వీడియోలు.. నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

## అసెంబ్లీలో స్పీకర్ కంటతడి

- మధుపై చర్యలకు సీఎం డిమాండ్
- ఆయన వ్యాఖ్యలను ఖండించిన మంత్రులు
- స్పీకర్‌కు ఎమ్మెల్యేలు, నాయకుల సంఘీభావం



పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : తెలంగాణ శాసనసభలో సోమవారం అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ చైర్‌లో ఉండగానే తీవ్ర భావోద్వేగానికి గురై కంటతడి పెట్టారు. ఉదయం అసెంబ్లీ వెలుపల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలపై మధ్యాహ్నం సభలో చర్చ జరిగింది. స్పీకర్ పదవిని అవమానించేలా వ్యాఖ్యలు చేసిన తాతా మధుపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు సభ్యులు డిమాండ్ చేశారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం కీలక వ్యాఖ్యలు చేశారు. సభాపతికి జరిగిన అవమానం కేవలం వ్యక్తిగత అవమానం కాదని, మొత్తం సభ్య సమాజానికి జరిగిన అవమానమని అన్నారు. స్పీకర్‌ను ఉద్దేశించి ఉపయోగించిన భాష అభ్యంతరకరంగా ఉందని పేర్కొంటూ.. తాతా మధుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శాసనమండలి సభ్యుడిగా కొనసాగేందుకు ఆయనకు అర్హత లేదని, సభ్యత్వాన్ని రద్దు చేయాలని సీఎం కోరారు. ఇటువంటి చర్యలు గతంలో ఎప్పుడూ జరగలేదని.. ఇంత దుర్మార్గంగా స్పీకర్ తల్లిని అవమానించటం దారుణమన్నారు. స్పీకర్ పట్ల ఇంత అభ్యంతరకరంగా మాట్లాడిన వ్యక్తిపై కఠినంగా వ్యవహరించాలని సీఎం సూచించారు.

# గ్యాస్ బుకింగ్స్‌పై గ్రామీణులకు ఊరట

(మొదటి పేజీ తరువాయి)



ఆయన తెలిపారు. హార్ముజ్ జలసంధిలో ఉద్రిక్తల నేపథ్యంలో గతంలో చేసిన మార్పుల్ని ఇప్పుడు సవరించారు.

గతంలో ఇరాన్ యుద్ధం, హార్ముజ్ జలసంధి ద్వారా భారత్ కు ఎల్పీజీ సరఫరాపై తీవ్ర ప్రభావం పడిన నేపథ్యంలో గ్రామాల్లో గ్యాస్ సిలెండర్ల బుకింగ్ కోసం కేంద్రం 45 రోజుల గడువు పెట్టింది. అంటే ఒక సిలెండర్ బుక్ చేసుకున్న తర్వాత రెండో సిలెండర్ కావాలంటే మరో 45 రోజులు ఆగాల్సిందే. ఈ గడువును ఇప్పుడు 25 రోజులకు తగ్గిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే పట్టణ ప్రాంతాల్లో గ్యాస్ సిలెండర్ల బుకింగ్ కు 25 రోజుల గడువే ఉంది. ఇప్పుడు కేంద్రం నిర్ణయంతో గ్రామాల్లోనూ ఇదే గడువు వర్తిస్తుంది.

అప్పట్లో ఇరాన్ వార్ కారణంగా గ్యాస్ బ్లాక్ మార్కెటింగ్ పెరిగిపోవడంతో కేంద్రం అక్రమాలకు తెరదించే లక్ష్యంతో ఇలా రీఫిల్ బుకింగ్స్ గడువు పెంచింది. ఇప్పుడు పరిస్థితులు అదుపులోకి రావడం, గ్యాస్ సరఫరా కూడా మెరుగుపడటంతో ఈ గడువును తగ్గించాలని కేంద్రం నిర్ణయం తీసుకుందని పెట్రోలియం శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపీ ఇవాళ వెల్లడించారు. కేంద్రం నిర్ణయంతో పట్టణాలు, గ్రామాలు అన్న తేడా లేకుండా ఎల్పీజీ వినియోగదారులంతా 25 రోజులకే గ్యాస్ సిలెండర్లు బుక్ చేసుకునేందుకు అవకాశం ఏర్పడింది.

# కోటి ఓట్లను తొలగించే కుట్ర..

(మొదటి పేజీ తరువాయి)

కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణ సభకు సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సారంపల్లి మల్లారెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన తర్వాత ప్రసంగించిన ముఖ్యమంత్రి.. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియను ప్రస్తావిస్తూ కేంద్రం, బీజేపీపై తీవ్ర విమర్శలు చేశారు.

ముఖ్యంగా గ్రామాల్లో ఉన్న ఓటర్ల పేర్లను తొలగిస్తున్నారని అన్నారు. పేదలు, కూలీలు, కార్మికులు ఉపాధి కోసం పట్టణాలకు వలస వెళ్లిన పరిస్థితులను ఆసరాగా చేసుకుని వారి ఓట్లను తొలగించే ప్రయత్నం జరుగుతోందని వ్యాఖ్యానించారు. తన సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లోనే సుమారు 80 వేల ఓట్లను తొలగించే ప్రయత్నం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. చనిపోయిన వ్యక్తుల పేర్లను తొలగించడమే కాకుండా.. ఒకే ప్రాంతంలో పుట్టి, అక్కడే నివసిస్తున్న వారి ఓట్లపైనా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.

ఎన్నికల్లో ఎవరు గెలవాలనే అంశాన్ని ఓట్ల జాబితా మార్పుల ద్వారా ప్రభావితం చేసే ప్రయత్నం జరుగుతోందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. తమకు వ్యతిరేకంగా ఓట్లు పడే ప్రాంతాలను గుర్తించి బూత్‌ల వారీగా ఓట్లను తొలగిస్తున్నారని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. అదే సమయంలో తమకు అనుకూలంగా ఉన్న ప్రాంతాల్లో అవసరమైతే ఇతర ప్రాంతాల నుంచి ఓట్లను చేర్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభానికి ముందే ఓట్ల తొలగింపునకు సంబంధించిన కార్యాచరణ మొదలైందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల వ్యవస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు.

# వర్షాలకు బ్రేక్... ఉష్ణోగ్రతలు పీక్

(మొదటి పేజీ తరువాయి)

39.1, నెల్లూరు జిల్లా కావలిలో 38.8, గుంటూరు జిల్లా ప్రత్తిపాడు, ప్రకాశం జిల్లా బల్లికురవలో 38, బాపట్ల జిల్లా చీరాలలో 37.9 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గత రెండు రోజుల్లోనూ మధ్యాహ్నం సమయంలో రాష్ట్రవ్యాప్తంగా 473 ప్రాంతాల్లో 30 డిగ్రీల కన్నా అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉదయం 9గంటల నుంచే ఎండ మండిపోయింది. సాయంత్రం వరకు వేడి వాతావరణం కొనసాగింది. దీనికితోడు ఉక్కపోత నెలకుంది. ఎండ తీవ్రత కొనసాగడానికి ఎల్‌నినో పరిస్థితులే కారణమని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల ఈ ఏడాది వేసవి సుదీర్ఘంగా కొనసాగుతోందని వెల్లడించారు.

కాగా, ఈ ఏడాది జూన్ 1 నుంచి సెప్టెంబరు 5 వరకు రాష్ట్రవ్యాప్తంగా 45.29 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉంది. కానీ, ఇప్పటి వరకు 20.39 సెంటీమీటర్ల వర్షపాతమే నమోదైంది. దీనిని బట్టి రాష్ట్రవ్యాప్తంగా 55.1 శాతం లోటు నెలకొంది. గత మూడు దశాబ్దాల్లో 1997, 2002, 2009, 2015, 2023 సంవత్సరాల్లో ఎల్‌నినో ప్రభావం చూపింది. కానీ, ఈ ఏడాది వచ్చినంత తీవ్రంగా గతంలో లేదని నిపుణులు చెబుతున్నారు. ఇదే సమయంలో రాష్ట్రం లో విద్యుత్ వినియోగం అన్ని రికార్డులనూ దాటేస్తోంది. వేసవిని మించి వినియోగం జరుగుతుండ డంతో విద్యుత్ సంస్థలు డిమాండ్‌కు తగినట్లు కరెంటు సరఫరా చేయలేకపోతున్నాయి. దీంతో రాష్ట్రవ్యాప్తంగా అప్రకటిత విద్యుత్ కోతలు అనివార్యమవుతున్నాయి. కేంద్ర గ్రిడ్ నుంచి కొన్ని రోజులుగా గరిష్ఠ స్థాయిలో విద్యుత్‌ను వినియోగించుకుంటున్నారు. శనివారం ఒక్కరోజే 12 మి.యూనిట్ల లోటు నమోదైంది. అయితే, వచ్చే వర్షాకాలం వరకు ఇదే తరహా వాతావరణ పరిస్థితు లు ఉంటాయని అంచనా వేస్తున్నారు.

# హుస్నాబాద్ నియోజకవర్గానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు

- మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి తో తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు పట్ల నియోజకవర్గ ప్రజల హర్షం

**హైదరాబాద్, టౌన్ (పీపుల్స్ డైరీ) సెప్టెంబర్ 07 :** కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ (౧ టూా) మంజూరు కావడంపై నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి, విద్యారంగ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. హుస్నాబాద్ కు తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లకు మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నాణ్యమైన విద్యను అందించేందుకు 73 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌లో మౌలిక వసతుల కల్పనకు రూ. 699. 895 కోట్ల పరిపాలనా అనుమతులు


GOVERNMENT OF TELANGANA
ABSTRACT
School Education Department - Telangana Public Schools (TGPS) - Administrative sanction for an amount of Rs.699.895 crores towards infrastructure facilities in order to take up various works for the proposed seventy-five (73) Telangana Public Schools (TGPS) for improving learning outcomes from Pre-Primary (PP) to Class XII in Telangana State – Orders – Issued.

SCHOOL EDUCATION (Prog.II) DEPARTMENT

G.O.Rt.No.164 Dated:05.09.2026
Read the following: -

1. From the Director of School Education, Telangana, Hyderabad, Lr.Rc.No.120/PS3/2026-1, Dt:09.07.2026 & 14.07.2026.
2. From the Director of School Education, Telangana, Hyderabad, Lr. Rc. No.120/PS3/2026, Dated:20-07-2026 &27.07.2026.
3. From the Director of School Education, Telangana, Hyderabad, Lr. Rc. No.120/PS3/2026, Dated: 24-07-2026.

***

ORDER:-

Government of Telangana is committed for providing equitable access to quality school education and improving learning outcomes from Pre-Primary (PP) to Class XII through modern infrastructure and holistic educational facilities. With a view for establishing Telangana Public Schools (TGPS) as model institutions offering quality education in a conducive learning environment, Government has proposed to take up various infrastructure and related works in the identified TGPS.

2. In the circumstances reported by the Director of School Education & State Project Director, Samagra Shiksha, Telangana, Hyderabad in the references 1st to 3rd read above and after careful examination of the matter, Government hereby accord permission on the following:

(i) administrative sanction for an amount of Rs.699.895 Crores (Rupees Six Hundred Ninety-Nine Crores Eighty-Nine Lakhs and Fifty Thousand only) towards taking up various works in 73 proposed Telangana Public Schools, as annexed to this G.O.

(ii) Allocation and release of Rs. 209.969 Crores towards 30% State Budget Share for the year 2026-27 under the following Heads of Account:

| Head of Account | BE 2026-27 (Rs. in Crores) |
|---|---|

మంజూరు చేస్తూ 2026 సెప్టెంబర్ 5న G.O.Rt.No.164 జారీ చేసింది. ఈ జాబితాలో కరీంనగర్ జిల్లా, హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం, చిగురుమామిడి మండలంలోని చిగురుమామిడి పాఠశాలను తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా ఎంపిక చేశారు. ఈ పాఠశాల అభివృద్ధికి రూ. 9. 62 కోట్ల అంచనా వ్యయం కేటాయించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ద్వారా ప్రీ-ప్రైమరీ నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు ఆధునిక మౌలిక వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు కావడం వల్ల చిగురుమామిడి మండలంతో పాటు పరిసర ప్రాంతాల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ప్రజలు పేర్కొన్నారు. విద్యారంగానికి ప్రాధాన్యతనిస్తూ నియోజకవ ర్గానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు చేయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఇందుకు కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# అసెంబ్లీలో మా గోడు వినిపించండి-అప్గ్రేడేషన్ కోసం మోకాళ్లపై గిరిజన ఉపాధ్యాయుల నిరసన


ఆర్థిక శాఖలో పెండింగ్ ఫైల్‌కు మోక్షం కల్పించాలి

**సింగరేణి,(కారేపల్లి) సెప్టెంబర్ 7 (పీపుల్స్ డైరీ):** ఒకే విద్యాబోధన.. ఒకే విధమైన బాధ్యతలు.. అయినా పదోన్నతుల్లో మాత్రం వివక్ష ఎందుకంటూ గిరిజన ఉపాధ్యాయులు గళమెత్తారు. గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులకు అప్గ్రేడేషన్ కల్పించడంలో జరుగుతున్న జాప్యంపై టిఈఏటిఎస్ (ట్రైబల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలంగాణ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అప్గ్రేడేషన్ కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న తమ సమస్యను ఎమ్మెల్యేలు అసెంబ్లీ వేదికగా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ టిఈఏటిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోత్ ప్రతాప్ సింగ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు గూగులోత్ నరేష్ నాయక్ ఆధ్వర్యంలో మధ్యాహ్న విరామ సమయంలో మోకాళ్లపై కూర్చొని నిరసన తెలిపారు.

### ఒకరికి న్యాయం.. మరొకరికి అన్యాయమా?

డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ పరిధిలో పనిచేస్తున్న భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులకు ఇప్పటికే రెండేళ్ల క్రితమే అప్గ్రేడేషన్ కల్పించినప్పటికీ, ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న తమకు మాత్రం ఇప్పటివరకు అదే ప్రయోజనం కల్పించలేదని టి ఈ ఏ టి ఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే రకమైన విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల మధ్య శాఖల పేరుతో తేడా చూపడం వల్ల గిరిజన ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. అప్గ్రేడేషన్‌తో పాటు పదోన్నతులు, వేతన ప్రయోజనాలను కోల్పోతున్నామని తెలిపారు.

### ఆర్థిక శాఖలో ఫైల్.. ఉపాధ్యాయుల భవిష్యత్తు పెండింగ్!

అప్గ్రేడేషన్‌కు సంబంధించిన ఫైల్ ప్రస్తుతం ఆర్థిక శాఖలో పెండింగ్‌లో ఉందని, ప్రభుత్వం ఇకనైనా స్పందించి ఫైల్‌కు వెంటనే ఆమోదం తెలపాలని వారు కోరారు. సమస్యను కేవలం ఫైళ్లకే పరిమితం చేయకుండా శాసనసభలో చర్చకు తీసుకురావాలని ఎమ్మెల్యేలందరికీ విజ్ఞప్తి చేశారు. "గిరిజన ఉపాధ్యాయుల సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించండి.. ఆర్థిక శాఖలో పెండింగ్‌లో ఉన్న ఫైల్‌ను ఆమోదింపజేయండి.. మాకు న్యాయం చేయండి" అంటూ టి ఈ ఏ టి ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో పనిచేస్తున్న భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులకు తక్షణమే అప్గ్రేడేషన్ కల్పించి, పదోన్నతులు మరియు అన్ని అర్హమైన ఆర్థిక ప్రయోజనాలు అందించాలని వారు డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారంలో ప్రభుత్వం మరింత జాప్యం చేస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధు సభ్యత్వం రద్దు చేయాలి

- స్పీకర్‌పై తాతా మధు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా
- రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్‌ను అవమానించడం ప్రజాస్వామ్యాన్ని అవమానించడమే
- తాతా మధుపై చర్యలు తీసుకోవాలి.. వెంటనే సస్పెండ్ చేయాలి
- తాతా మధు వ్యాఖ్యలకు కేసీఆర్ సమాధానం చెప్పాలి మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, టౌన్: (పీపుల్స్ డైరీ) సెప్టెంబర్ 7 :** తెలంగాణ శాసనసభ స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న శాసనసభ స్పీకర్‌ను కించపరిచేలా మాట్లాడటం ఏమాత్రం సమర్థనీయం కాదని అన్నారు. తాత మధు వ్యాఖ్యల పట్ల స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కలిసి సంఘీభావం ప్రకటించారు. తాత మధు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం అని తెలిపారు. స్పీకర్‌పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం కేవలం ఒక వ్యక్తిని అవమానించడం కాదని, రాజ్యాంగ వ్యవస్థను, శాసనసభ గౌరవాన్ని అవమానించడమేనని మంత్రి పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో స్పీకర్ పదవికి ఉన్న గౌరవాన్ని ప్రతి ఒక్కరూ కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఒక అట్టడుగు వర్గాల బిడ్డ, దళిత బిడ్డ శాసనసభ స్పీకర్‌గా ఉంటే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు రాకుండా ఉంటారని, కానీ ఆయన పార్టీకి చెందిన నాయకులు మాత్రం బయటకు వచ్చి డ్రామాలు చేస్తుంటారని మంత్రి విమర్శించారు. స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధుపై తక్షణమే క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని, ఆయన సభ్యత్వాన్ని రద్దు చేసే దిశగా చర్యలు చేపట్టాలని మంత్రి డిమాండ్ చేశారు. తాతా మధును వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు. తాతా మధు చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సమాధానం చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. తన పార్టీకి చెందిన ఎమ్మెల్సీ రాజ్యాంగ పదవిని అవమానించేలా మాట్లాడినా కేసీఆర్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. శాసనసభ, స్పీకర్



పదవి పట్ల కనీస గౌరవం లేని విధంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని మంత్రి అన్నారు. ఇకనైనా బీఆర్ఎస్ నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, రాజ్యాంగ వ్యవస్థల గౌరవాన్ని కాపాడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.

# మట్టి గణపతిని పూజిద్దాం...పర్యావరణాన్ని పరిరక్షిద్దాం


జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..



**భూపాలపల్లి సెప్టెంబర్ 7 పీపుల్స్ డైరీ..** వినాయక చవితి పండుగను పర్యావరణహితంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పూజించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి గణపతిని పూజిద్దాం ... పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అనే వాల్ పోస్టర్లు, మట్టి గణపతుల ఉచిత పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. వినాయక చవితి సందర్భంగా పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా ఉత్సవాలను నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 2 వేలు మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మట్టి విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు, రసాయనిక రంగుల వినియోగం వల్ల విగ్రహాల నిమజ్జనం సమయంలో నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. రసాయనాలు, రంగులు నీటిలో కలవడం వల్ల జలచరాలు చనిపోవడంతో నీటి నాణ్యత దెబ్బతినే అవకాశం ఉందన్నారు. ప్రకృతి సిద్ధమైన మట్టితో తయారు చేసిన విగ్రహాలు పర్యావరణానికి అనుకూలమని, వాటిని ఉపయోగించడం ద్వారా నీటి వనరుల పరిరక్షణకు దోహదపడుతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని జిల్లా కలెక్టర్ అన్నారు. పండుగలు మన సంప్రదాయాలు, సంస్కృతికి ప్రతీకలని, అదే సమయంలో ప్రకృతి పరిరక్షణకు కూడా ప్రాధాన్యతనివ్వాల్సిన అవసరం ఉందన్నారు. చెరువులు, కుంటలు, నదులు తదితర నీటి వనరులను కాలుష్యం నుంచి కాపాడేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. మట్టి గణపతిని పూజిద్దాం... పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అనే సందేశాన్ని ప్రతి కుటుంబం పాటించి పర్యావరణహిత వినాయక చవితి నిర్వహణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విజ్ఞప్తి చేశారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతుల ఏర్పాటుపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్వో వసంత కుమారి, ఆర్డీఓ హరికృష్ణ, కాలుష్య నియంత్రణ మండలి ఏఈఎస్ శ్రీకాంత్, జిల్లా సైన్స్ అధికారి స్వామి, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజలో పాలుగోన్నా నల్లగోని సతీష్ గౌడ్



**వీణవంక సెప్టెంబర్ 08( పీపుల్స్ డైరీ) :**మండలం లోని ఎలబాక గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు నర్సింగోజ్ పరమేశ్వరమ్మ కు ప్రొసీడింగ్ కాపీలను అందజేసి భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్న వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ నల్లగోని సతీష్ గౌడ్ , ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల సంపత్ రెడ్డి, ఉప సర్పంచ్ కోట శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కార్యదర్శి ఐలోని కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పశువులకు ఇన్సూరెన్స్ అందించిన..

### విజయ డైరీ మిల్క్ షెడ్ డిప్యూటీ డైరెక్టర్ కె రమేష్ మేనేజర్ సి హెచ్ రమేష్



**వీణవంక సెప్టెంబర్ 08( పీపుల్స్ డైరీ) :** మండలంలోని నర్సింగాపూర్ గ్రామం లో సిద్దిపేట మిల్క్ షెడ్ డిప్యూటీ డైరెక్టర్ కె. రమేష్ మేనేజర్ సి హెచ్. రమేష్ ఆదేశాల మేరకు విజయ డెయిరికి పాలు పోసే పాడి రైతుల పశువులకు ఇన్సూరెన్స్ చేయించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ జడల రమేష్ పాల్గొని విజయ డెయిరి చేయించే పాడి పశువుల బీమా సౌకర్యాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో జమ్మికుంట బీఎంసీయూ ఇంచార్జ్ సతీష్ సొసైటీ అధ్యక్షురాలు బుర్ర స్వరూప, ఏఐసీ ఇన్సూరెన్స్ జిల్లా కో ఆర్డినేటర్ డి. కార్తీక్ గ్రామంలో ఉన్న పాడి రైతులు పాల్గొన్నారు.

# నూతన గృహ ప్రవేశం హాజరైన మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్



**సైదాపూర్, సెప్టెంబర్ 7: ( పీపుల్స్ డైరీ ) :** సైదాపూర్ మండలం దుద్దనపల్లి గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి హరీష్ గారి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ హాజరై నూతన గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా హరీష్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, నూతన గృహంలో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని పోతిరెడ్డి హరీష్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

# జీవో 97పై బీఆర్ఎస్వీ నిరసన...

### ఆర్డీవోకు వినతిపత్రం అందజేత..బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్టుపై నిరసన



**హుస్నాబాద్. టౌన్ (పీపుల్స్ డైరీ) సెప్టెంబర్ 7 :** పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు అన్యాయం చేసేలా ఉన్న జీవో 97ను వెంటనే రద్దు చేయాలని బీఆర్ఎస్వీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం హుస్నాబాద్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులతో కలిసి ఆర్డీవో రామ్మూర్తికి వినతిపత్రం సమర్పించారు. శక్తి స్కీమ్ ద్వారా పాలిటెక్నిక్‌లను విలీనం చేసే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. అసెంబ్లీ సమావేశాలకు వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ప్రతిపక్ష నాయకులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గాదెపాక రవీందర్, గడిపే సతీష్ తో పాటు ఎంఏ. అన్వర్, సుద్దాల చంద్రయ్య, ఐలేని మల్లికార్జున్‌రెడ్డి, సూరంపల్లి పర్శరాం, కన్నోజు రామకృష్ణ, కందుకూరి సతీష్, గడ్డం సదానందం, గుగులోతు తిరుపతి, ప్రభాకర్‌రెడ్డి, బొజ్జ హరీశ్, లక్ష్మణ్ నాయక్, చిత్తారి శ్రీనివాస్, కూతాటి విజయ్‌భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులను ప్రారంభించిన సర్పంచ్ పోతరాజు బబిత



**సైదాపూర్ సెప్టెంబర్ 7 ( పీపుల్స్ డైరీ ) :** సైదాపూర్ మండలం పెరిక పల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా సోమవారం రోజున గ్రామానికి చెందిన చింతం సదయ్య చెందిన వ్యవసాయ భూమిలో ఫారం పండు పనులకు కొబ్బరికాయ కొట్టి పనిని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ పోతరాజు బబిత శ్రీనివాస్ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లెనీనోవా ప్రభావంతో వర్షాలు లేని కారణంగా గ్రామంలో జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి పని కలిగించడమే బాధ్యతగా ఈరోజు పనిని ప్రారంభించినట్లు సర్పంచ్. బబిత తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ ఫీల్డ్ అసిస్టెంట్ తిరుపతి కూలీలు తదితరులు వారి వెంట ఉన్నారు

# దళితులకు బీఆర్ఎస్ పార్టీ ఇచ్చే గౌరవం ఇదేనా..

### ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బోయిని విద్యాసాగర్



**వీణవంక సెప్టెంబర్ 08( పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బోయిని విద్యాసాగర్ మాట్లాడుతూ దళితుడు, తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాతా మధు అసభ్యకరంగా దూషించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు అయన తెలిపారు. దళితులు మహిళల పట్ల కనీస గౌరవం లేకుండా బీఆర్ఎస్ పార్టీ నాయకులు వ్యవహరిస్తున్న తీరును తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. దళితులు మహిళలను అవమానించే విధంగా వ్యవహరించే బీఆర్ఎస్ పార్టీకి రాబోయే ఎన్నికలలో ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని ఆయన అన్నారు.

# హెచ్‌పీవీ టీకాలతో గర్భసంచి క్యాన్సర్ నుండి రక్షణ



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 7 (పీపుల్స్ డైరీ ) :** భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింహాపూర్ జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 50 మంది లబ్ధిదారులకు హెచ్‌పీవీ టీకాలు వేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించేందుకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు సరైన వయస్సులో హెచ్‌పీవీ టీకాలు వేయించి, భవిష్యత్తులో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నుంచి రక్షణ కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ రుబీనా, డాక్టర్ రహమాన్, సూపర్‌వైజర్ వాణి, నర్సింగ్ ఆఫీసర్ రాధిక, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ పాల్గొన్నారు.

# బైక్ ను డీ కొట్టిన కారు..

### ఇద్దరికీ తీవ్ర గాయాలు..



**రేగొండ సెప్టెంబర్ 7 పీపుల్స్ డైరీ..** రేగొండ మండలం రూపిరెడ్డి పల్లి గ్రామం దమ్మన్న పేట క్రాస్ వద్ద పల్సర్ బైక్ ను కార్ డీ కొట్టిన సంఘటన లో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రయాణికుల వివరాల మేరకు రేగొండ మండల కేంద్రానికి చెందిన కొడారి అఖిల్, పోచంపల్లి గ్రామానికి చెందిన ప్రమోద్ లు పరకాల నుండి రేగొండ కు వస్తున్న క్రమంలో పరకాల నుండి భూపాలపల్లి వైపు వెళుతున్న కారు పల్సర్ బండిని తప్పించే క్రమంలో వెనకాల నుండి డీ కొట్టడంతో బైక్ పై ఉన్న అఖిల్, ప్రమోద్ లు పక్కనే ఉన్న కల్వర్ట్ లో పడిపోయారు గమనించిన ప్రయాణికులు వారిని కాల్వర్ట్ నుండి బయటకు తీసేసరికి అఖిల్ కాలు పూర్తిగా విరిగిపోయింది. ప్రమోద్ తలకు గాయాలు అయ్యాయి. గాయలైన ఇద్దరినీ డీ కొట్టిన కారులో చికిత్స నిమిత్తం పరకాల హాస్పిటల్ తరలించారు...

# తెలంగాణలో 'ఎస్ఐఆర్' గడువు మరోసారి పొడిగింపు

తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) కార్యక్రమం గడువును కేంద్ర ఎన్నికల సంఘం పొడిగించింది. జాబితాపై అభ్యంతరాలు, క్లెయిమ్‌లు దాఖలు చేసేందుకు అక్టోబర్ 7వ తేదీ వరకు అవకాశం కల్పించింది. ఈ మేరకు సవరించిన షెడ్యూల్‌ను ఈసీ విడుదల చేసింది. గతంలో పొడిగించిన షెడ్యూల్ ప్రకారం ఈ గడువు సెప్టెంబర్ 16తో ముగియాల్సి ఉంది. అయితే, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు మరింత సమయం కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి కేంద్ర ఎన్నికల సంఘానికి వేర్వేరుగా లేఖలు రాశారు. వారి విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణనలోకి తీసుకున్న ఎన్నికల సంఘం, గడువును మరోసారి పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. కొత్త షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 7 వరకు అభ్యంతరాలను స్వీకరించి, వాటిని పరిష్కరించిన అనంతరం నవంబర్ 9వ తేదీన తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి..

- బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ మరియు ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా..



**భూపాలపల్లి సెప్టెంబర్ 7 పీపుల్స్ డైరీ..** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 14 వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ మరియు ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటి ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ సెంటర్ వద్ద 100 మంది విద్యార్థులతో కలిసి ధర్నా రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించరు .. ఈ సందర్భంగా బీసీ ఎస్సి జె ఏ సి భూపాలపల్లి జిల్లా కన్వీనర్ రాదండి దేవేందర్ మరియు ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొత్తూరి రవీందర్ లు మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం 30 లక్షల మంది విద్యార్థులకు చెల్లించాల్సినటువంటి 14000 కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ డబ్బులను చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ గత వారం రోజుల నుండి కలెక్టరేట్ల కార్యాలయాల నుండి మొదలుకుంటే ఆర్డీవో, ఎంఆర్ఓ కార్యాలయాల స్థాయి వరకు అనేక వినతి పత్రాలు అందించినా కూడా ప్రభుత్వం వైపు నుంచి ఎలాంటి స్పందన లేకపోవడాన్ని నిరసిస్తూ జిల్లా కేంద్రాలలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించాల్సి వచ్చిందని, ఫీజు రియంబర్స్మెంట్ విషయంలో గత వారం రోజుల నుండి బీసీ, ఎస్సి, ఎస్ టి, జేఏసీ డిఎస్పీ చేస్తున్న పోరాటాలకు సంబంధించి రాష్ట్ర ఇంటెలిజెన్స్ విభాగం రాష్ట్ర ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నప్పటికీ ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి నిర్లక్ష్య వైఖరితో వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు.. అంతేకాకుండా రాష్ట్రంలో రైట్ ఎడ్యుకేషన్ యాక్టు 2009 ప్రకారం ప్రభుత్వం అన్ని ప్రైవేట్ స్కూళ్లలో 25% సీట్లను ఉచితంగా పేద విద్యార్థులకు అందించాల్సి ఉండగా ఆ చట్టం ఎక్కడ రాష్ట్రంలో అమలుకు నోచుకోలేక లక్షలాది మంది పేద విద్యార్థులు ప్రైవేట్ విద్య సంస్థల్లో ఫీజు లు కట్టుకునే దీనమైన పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం కలిపించిదని వారు వాపోయారు. ఫీజు రియంబర్స్మెంట్తో సంబంధం లేకుండా కళాశాలలో విద్యార్థులని ఏ రకంగా కళాశాలల యాజమాన్యాలు ఇబ్బంది పెట్టకుండా ఉచితంగా వారి సర్టిఫికెట్లను జారీ చేసేందుకు ఒక గవర్నమెంట్ ఆర్డర్(జి ఓ )ని విడుదల చేయాలనీ, విద్యా శాఖలో అనేక రకాల అంశాలు ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్లు, ఆర్ టి ఈ మరియు ఫీజు బకాయిలు, ఉచిత విద్య, భోజనం, విద్యార్థుల ఆరోగ్యాల ల పట్ల తీసుకున్న జాగ్రత్తలు, వారి మెస్ ఛార్జ్, హాస్టల్ ల నిర్వహణ వంటి అన్ని అంశాలపై ప్రభుత్వం వెంటనే శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు..లేని పక్షంలో విద్యార్థుల భవిష్యత్ కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం ఆమరణ నిరాహార దీక్షకి సైతం దిగుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు జేరిపోతుల సనత్,ఎంజేస్ జిల్లా కన్వీనర్ పర్లపెల్లి వంశీ మహారాజ్ , డీస్పీ జిల్లా నాయకులు చిట్యాల శ్రీనివాస్,పుల్ల అశోక్,శీలపాక హరీష్,కండె రవి, నద్దునూరి రాజు కుమార్, రత్న రమేష్,గుండ్ల ఓంకార్,పంగ మహేష్ , మంద ప్రవీణ్ మేకల ఓంకార్,బోనగిరి తేజ, ఎర్రబెల్లి శ్రవణ్, మౌర్య జన్నే జనార్దన్ కొర్రి అశోక్ వంగపండ్ల రాజయ్యా యాదవ్ లు మరియు విద్యార్థులు తదితర నాయకులు పాల్గొన్నారు..

# ఉద్యోగుల హక్కుల సాధన సభను విజయవంతం చేయాలి

- ఈ నెల 10 న చలో హైదరాబాద్ వాల్ పోస్టర్ విడుదల..

**భూపాలపల్లి సెప్టెంబర్ 7 పీపుల్స్ డైరీ..** ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గెజిటెడ్ అధికారులు, కార్మికులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఛలో హైదరాబాద్ – ఉద్యోగుల హక్కుల సాధన సభను విజయవంతం చేయాలని తెలంగాణ ఎంప్లాయీస్, గెజిటెడ్ ఆఫీసర్స్, టీచర్స్, వర్కర్స్ అండ్ పెన్షనర్స్ జేఏసీ చైర్మన్ బూరుగు రవి, కన్వీనర్ శ్రీమతి విజయలక్ష్మి ఆధ్వర్యంలో సభకు సంబంధించిన సన్నాహక సమావేశం నిర్వహించి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గెజిటెడ్ అధికారులు, కార్మికులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ వర్గాలు పెద్ద సంఖ్యలో హైదరాబాద్‌కు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.

### ప్రధాన డిమాండ్లు

01-07-2023 నుంచి పెండింగ్‌లో ఉన్న 25 శాతం మధ్యంతర భృతి (ఐ ఆర్ )ను వెంటనే అమలు చేయాలి. ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను వెంటనే విడుదల చేయాలి. ఉద్యోగులు, పెన్షనర్ల పెండింగ్ బిల్లుల చెల్లింపుల కోసం నెలకు రూ. 2,000 కోట్లను కేటాయించి, బిల్లులను పరిష్కరించాలి. సీపీస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానం (ఓపిస్ )ను పునరుద్ధరించాలి. (న్యూ ఎంప్లాయిస్ హెల్త్ స్కీం )ను పూర్తి స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలి. ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలతో పాటు ఇంకా అమలు కాని మిగిలిన డిమాండ్లన్నింటినీ వెంటనే పరిష్కరిం చాలి. ఉద్యోగుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గెజిటెడ్ అధికారులు, కార్మికులు, పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొని "ఛలో హైదరాబాద్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సమావేశం పిలుపునిచ్చింది.

### "మన హక్కుల సాధన కోసం..మన భవిష్యత్తు కోసం

ఛలో హైదరాబాద్ -- కదలిరండి... విజయవంతం చేయండి!" అని నాయకులు కోరారు. ఈ సన్నాహక సమావేశంలో డీఎంహెచ్‌వో మధుసూదన్, టీఎన్జీవో జనరల్ సెక్రటరీ దశరథ రామారావు, టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రతినిధి షఫీ, రెవెన్యూ సంఘం ప్రతినిధి ఎస్.కె. అబ్బాస్, పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నక్క తిరుపతి, తెలంగాణ గెజిటెడ్ హెడ్‌మాస్టర్ల సంఘం అధ్యక్షుడు మందల రవీందర్ రెడ్డి, టీఆర్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పెండ మధుసూదన్, యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి కొత్త కుమార్, డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సేవా నాయక్, సీపీఎస్ ఉద్యోగుల సంఘం ప్రతినిధి భార్గవ్, సుకుమార్, వంశీ, సునీత, ప్రవీణ్ కుమార్, దేవేందర్, మురళీధర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, మహేశ్వరి, రాజ్ కుమార్, ప్రతాప్, సరోజ, సుధాకర్ తదితర TGEJAC భాగస్వామ్య సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్‌కు ప్రజలు బుద్ధి చెప్పిన రోజులు మర్చిపోయారా?

- అసత్య ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించొద్దు.. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌కు సమాధానం
- ఖమ్మం జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మజీద్ పాషా (షేరు) ధ్వజం



**సింగరేణి (కారేపల్లి), సెప్టెంబర్ 7 (పీపుల్స్ డైరీ):** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణలను ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మజీద్ పాషా (షేరు) తీవ్రంగా తిప్పికొట్టారు. పదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. "పదేళ్ల పాలనలో ఏం చేశారు?" అని బీఆర్ఎస్ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను,మైనార్టీలను, ఉద్యమకారులను ఓటు బ్యాంకు రాజకీయాలకు పరిమితం చేసిన చరిత్ర బీఆర్ఎస్‌దేనని ఆరోపించారు. ప్రజలు అధికారం నుంచి దూరం చేసినా బీఆర్ఎస్ నాయకుల తీరు మారలేదని, అందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తూ రాజకీయ ఉనికిని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

### అసెంబ్లీ ఘటనను రాజకీయం చేయడం సిగ్గుచేటు

అసెంబ్లీలో జరిగిన ఘటనపై బీఆర్ఎస్ నాయకులు వాస్తవాలను వక్రీకరిస్తున్నారని మజీద్ పాషా అన్నారు. సభా నిబంధనలకు విరుద్ధంగా మార్షల్స్‌తో ఘర్షణకు దిగే పరిస్థితి సృష్టించిన వారే ఇప్పుడు పోలీసుల చర్యలను దాడిగా చిత్రీకరించడం హాస్యాస్పదమన్నారు. అసెంబ్లీ గౌరవాన్ని, నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాల్సిందేనని స్పష్టం చేశారు.

### ఆరు గ్యారంటీలపై బీఆర్ఎస్‌కు మాట్లాడే హక్కుందా?

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తోందని ఆయన తెలిపారు. మహాలక్ష్మి, గృహజ్యోతి, రూ. 500 గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు నిదర్శనమన్నారు. ప్రజల కళ్ల ముందు కనిపిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను కూడా బీఆర్ఎస్ నేతలు అబద్ధాలుగా చిత్రీకరించడం వారి రాజకీయ నిరాశకు నిదర్శనమని అన్నారు.

### సామాజిక న్యాయంపై కాంగ్రెస్‌దే ముందడుగు

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మజీద్ పాషా తెలిపారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు, మైనార్టీలకు రూ. 1,000 కోట్ల బడ్జెట్, ఎస్సీ వర్గీకరణ అమలు వంటి నిర్ణయాలను ఆయన ప్రస్తావించారు. సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను చూసి బీఆర్ఎస్ నేతలకు మింగుడుపడటం లేదని విమర్శించారు.

### ప్రజాస్వామ్యం గురించి బీఆర్ఎస్ మాట్లాడటమా?

ప్రజాస్వామ్య విలువల గురించి బీఆర్ఎస్ నాయకులు మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని షేక్ మజీద్ పాషా ఘాటుగా వ్యాఖ్యానించారు. తమ హక్కుల కోసం ప్రశ్నించిన ఉద్యోగులు, జర్నలిస్టులు, ప్రతిపక్ష నాయకులపై గతంలో తీసుకున్న చర్యలను ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం చట్టబద్ధ పాలనకు కట్టుబడి ఉందని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూనే చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేతలు ముందుగా తమ పదేళ్ల పాలనపై ప్రజలకు సమాధానం చెప్పాలని, ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించాలని మజీద్ పాషా డిమాండ్ చేశారు. అసత్య ఆరోపణలు, రాజకీయ డ్రామాలతో ప్రజలను మభ్యపెట్టే రోజులు పోయాయని, వాస్తవాలను ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు.

# లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలి

### సర్పంచ్ పోలు స్వరూప"

**సైదాపూర్ సెప్టెంబర్ 7 ( పీపుల్స్ డైరీ ) :** ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్వాయి పెట్ గ్రామ సర్పంచ్ పోలు స్వరూప ప్రవీణ్ కోరారు. సోమవారం గ్రామంలో ఏర్పాటు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ కార్యక్రమంలో సర్పంచ్ స్వరూప మాట్లాడుతూ.. సాంకేతికతను వినియోగించుకుంటూ నకిలీలకు చెక్ పెట్టే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ స్మార్ట్ రేషన్ కార్డులను జారీ చేసిందని, వీటి ద్వారా సరుకుల పంపిణీ మరింత పారదర్శకంగా, సులభంగా జరుగుతుందని అన్నారు. అర్హులైన ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా చూడటమే పంచాయతీ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా అధికారులు, సిబ్బంది సమన్వయం తో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీపీవో రాజేందర్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ పెద్ది తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అమృత సింగ్, జి లక్ష్మణ్, కచ్చు రవీందర్, జి రాములు, ఏ సంపత్, ఎల్లారెడ్డి చాన్ పాషా, కె తిరుపతి, మహిళలు, గ్రామస్థులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిపక్ష గొంతు నొక్కే ప్రయత్నాలను సహించం..



- హామీలపై సమాధానం చెప్పలేకే ఉక్కుపాదమా?
- కాంగ్రెస్ ప్రభుత్వంపై షేక్ గౌసుద్దీన్ ఫైర్

**సింగరేణి,(కారేపల్లి) సెప్టెంబర్ 7 (పీపుల్స్ డైరీ):** ఎన్నికల హామీల అమలుపై నిలదీస్తున్న ప్రతిపక్ష నాయకుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకుడు షేక్ గౌసుద్దీన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల తరఫున ప్రశ్నించే గొంతులను అడ్డుకోవడం ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చలేరని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు అసెంబ్లీ, శాసనమండలిలో చేపట్టిన నిరసనల సందర్భంగా పోలీసులు వ్యవహరించిన తీరును ఆయన తీవ్రంగా ఖండించారు. కేటీఆర్, తన్నీరు హరీష్‌రావు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తదితర బీఆర్ఎస్ నాయకుల విషయంలో చోటుచేసుకున్న పరిణామాలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నాయని ఆయన విమర్శించారు.

### ఆరు గ్యారంటీలపై లెక్క చెప్పాలి


కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఇతర హామీల అమలుపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని షేక్ గౌసుద్దీన్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ప్రకటించిన డిక్లరేషన్లలోని హామీల అమలుపైనా ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతిపక్షాల ప్రజాస్వామ్య హక్కు అని, ఆ హక్కును అడ్డుకునే ప్రయత్నాలు సరికావని ఆయన పేర్కొన్నారు. మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డి తదితరుల పట్ల ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై కూడా ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు.

### 'ప్రశ్నించే గొంతులను అణచలేరు'

ప్రజా సమస్యలను లేవనెత్తుతున్న ప్రతిపక్ష నాయకులపై చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజల్లో ఉన్న అసంతృప్తిని తగ్గించలేరని షేక్ గౌసుద్దీన్ అన్నారు. ప్రభుత్వం రాజకీయ విమర్శలకు రాజకీయంగానే సమాధానం చెప్పాలని, పోలీసు చర్యల ద్వారా ప్రతిపక్షాన్ని అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని పేర్కొన్నారు. ఇలాంటి పరిణామాలు పునరావృతమైతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. బీఆర్ఎస్ నాయకుల పట్ల చోటుచేసుకున్న ఘటనలపై ప్రభుత్వం స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ప్రజలకు మరియు ప్రతిపక్షాలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని షేక్ గౌసు-ద్దీన్ డిమాండ్ చేశారు.

# "'ఆరు గ్యారంటీ'లతో ప్రజలకు కాంగ్రెస్ మోసం

- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ బీఆర్ఎస్ శ్రేణులు
- ప్రజావాణిలో వినతిపత్రము లు సమర్పణ
- రాష్ట్ర ప్రజలకు తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్
- బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య



**సైదాపూర్ సెప్టెంబర్ 7 (పీపుల్స్ డైరీ) :** అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) శ్రేణులు సోమవారం రోజున కదంతొక్కాయి. ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సైదాపూర్ మండల వ్యాప్తంగా గులాబీ శ్రేణులు వినూత్న ఆందోళనలు చేపట్టారు. మండల కేంద్రంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు హామీల అమలుపై వినతి పత్రం అధికారులకు అందజేసి నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. వినతిపత్రం సమర్పించి, ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు 'ఆరు గ్యారంటీల' మేనిఫెస్టోతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టి అధికార పీఠం ఎక్కిందని విమర్శించారు. తీరా గద్దెనెక్కిన తర్వాత ఆ హామీలను గాలికొదిలేసి, మోసపూరిత విధానాలకు పాల్పడుతోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తమ వైఫల్యాన్ని అంగీకరించి, రాష్ట్ర ప్రజలకు తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేంత వరకు ప్రభుత్వ తీరుపై తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ బిల్లా వెంకట్ రెడ్డి వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్ రెడ్డి సర్పంచులు తొంట రజనీకాంత్ మాచమల్ల శ్రీకాంత్ చాడ అఖిల ప్రకాశ్ రెడ్డి మాజీ సర్పంచ్లు యుగంధర్ రెడ్డి పైడిమల్ల తిరుపతి తొంట ఓదేలు బత్తుల కొమురయ్య నాయకులు గడ్డం శ్రీధర్ కొత్త మధుసూదన్ రెడ్డి పైడిపల్లి రవీందర్ గౌడ్ వర్ని మోహన్ రెడ్డి కలవల శ్రీనివాస్ మ-ంనుపాల శ్రీనివాస్ ఖర్చు శ్రీకాంత్ పేరము మల్లయ్య భామండ్ల బిక్షపతి ఆవుల రవి పొడిచెట్టి కొమురయ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు

# అట్టహాసంగా మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడోత్సవాలు ప్రారంభం





- విజయం కంటే క్రీడా స్ఫూర్తే ముఖ్యం..
- ప్రతిభను చాటాలి
- దొంత సుధాకర్ మార్కెట్ కమిటీ చైర్మన్

**సైదాపూర్ సెప్టెంబర్ 7 ( పీపుల్స్ డైరీ) :** సైదాపూర్: మండల కేంద్రంలోని వెన్కేపల్లి--సైదాపూర్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జీ ఎఫ్) క్రీడోత్సవాలు సోమవారం రోజున అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థుల కేరింతలు, క్రీడా ఉత్సాహంతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. క్రీడోత్సవాలను మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ ప్రారంభించి మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థులకు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని అన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో యాదగిరి మాట్లాడుతూ, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిలో క్రీడలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదల, జట్టుగా పనిచేసే లక్షణాలను క్రీడలు పెంపొందిస్తాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. మండల విద్యాధికారి కట్టా రవీంద్ర చారి మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అన్నారు. మండల స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. మండల ఎస్ జి ఎఫ్ సెక్రటరీ జ్యోతి, క్రీడా పోటీలను నిర్వహించగా ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మునిపాల సునీత రవి, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు పెరుగు దేవేందర్ రెడ్డి మరియు ఏఎస్ఐ సంపత్ రెడ్డి రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటరెడ్డి వ్యాయామ ఉపాధ్యాయులు ప్రతిమ, కృష్ణవేణి, శిరీష, అపర్ణ మరియు ఉపాధ్యాయులు హనుమాన్ల భాస్కర్, అజయ్ సీఆర్పి రమేష్, తదితరులు, అన్ని ఉన్నత పాఠశాలల నుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అరెస్ట్ కు నిరసనగా రాస్తారోకో



- వెయ్యి రోజుల పాలనపై ప్రశ్నిస్తే పోలీసులతో అడ్డుకుంటారా?
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై సైదాపూర్ లో రాస్తారోకో

**సైదాపూర్ సెప్టెంబర్ 7 ( పీపుల్స్ డైరీ ) :** సైదాపూర్ వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అసెంబ్లీ వేదికగా ప్రశ్నించేందుకు ప్రయత్నిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులతో అడ్డుకోవడాన్ని సైదాపూర్ మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లిసోమవారపు రాజయ్య తీవ్రంగా ఖండించారు. "ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను అసెంబ్లీకి రాకుండా అడ్డుకోవడం అంటే ప్రజల గొంతును అడ్డుకోవడమే. వెయ్యి రోజుల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా పోలీసులను ప్రయోగించడం సిగ్గుచేటు" అని ఆయన మండిపడ్డారు. ప్రజల సమస్యలను చర్చించాల్సిన అసెంబ్లీని ప్రశ్నలకు వేదికగా మార్చకుండా, ప్రతిపక్ష ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అడ్డుకోవడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోందని మాజీ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. ప్రజల హక్కులను, ప్రతిపక్షం ప్రశ్నించే హక్కును కాలరాసే అధికారం ఎవరికీ లేదని స్పష్టం చేశారు. ముఖ్యంగా మహిళా ఎమ్మెల్యేలు, మహిళా ఎమ్మెల్సీల పట్ల కూడా పోలీసులు వ్యవహరించిన తీరు తీవ్రంగా అభ్యంతరకరమని ఆయన అన్నారు. మహిళా ప్రజాప్రతినిధులు అని కూడా చూడకుండా పోలీసులతో అడ్డుకోవడం, వారి హక్కులను హరించడం ఏమాత్రం సమర్థనీయం కాదని పేర్కొన్నారు. "వెయ్యి రోజుల పాలనపై లెక్కలు అడిగితే పోలీసుల్ని అడ్డుపెట్టుకోవడం కాదు.. ప్రజలకు సమాధానం చెప్పాలి. హామీలు ఎందుకు అమలు కాలేదో చెప్పాలి. ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకను నొక్కాలని చూస్తే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదు" అని వెన్నంపల్లి సింగిల్ విండో అధ్యక్షులు బిల్లా వెంకట్ రెడ్డి హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికార అహంకారాన్ని వీడి ప్రజాస్వామ్య విలువలను గౌరవించాలని, ప్రతిపక్ష ప్రజాప్రతినిధులకు రాజ్యాంగ బద్ధంగా ఉన్న హక్కులను కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. "బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల గొంతును నొక్కితే అది కేవలం బీఆర్ఎస్ గొంతు కాదు.. రాష్ట్ర ప్రజల గొంతు. ప్రజల గొంతును అణచివేసే ఏ ప్రభుత్వాన్నైనా ప్రజలు ప్రశ్నిస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాటం ఆగదు" అని వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చాడ అఖిల ప్రకాశ్ రెడ్డి తొంట రజనీకాంత్ మాచమల శ్రీకాంత్ చిరంజీవి మాజీ సర్పంచులు బత్తుల కొమురయ్య పైడిమాల సుశీల తిరుపతి తాటిపల్లి యుగేందర్ రెడ్డి తొంట ఓదెలు నాయకులు పైడిపల్లి రవీందర్ గౌడ్ కొత్త మధుసూదన్ రెడ్డి వర్ణి మోహన్ రెడ్డి మునిపాల శ్రీనివాస్ కె శ్రీకాంత్ పేరము మల్లయ్య కల్వల శ్రీనివాస్ నాదెండ్ల బిక్షపతి ఆవుల రవి పోడి శెట్టి కొమురయ్య టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకులు పెద్ద ఎత్తున రాస్తారోకోలు పాల్గొన్నారు

# 15 రోజుల్లో విద్యుత్ సమస్యల పరిష్కారం

### సర్పంచుల వినతులపై ఎస్ఈ సామ్యానాయక్ హామీ



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 7 (పీపుల్స్ డైరీ ):** గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను స్థానికంగానే తెలుసుకుని, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు భీమదేవరపల్లి ఎస్పీడీసీఎల్ సెక్షన్ పరిధిలో నిర్వహించిన లి'పరిష్కార వేదిక'లికు విశేష స్పందన లభించింది. 'పల్లె ప్రణాళికా ప్రగతి'లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో కొత్తపల్లి, ముల్కనూర్, రామ్‌నగర్, వంగర, రంగాయపల్లి, రత్నగిరి, సాయినగర్ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో విద్యుత్ సరఫరా, స్తంభాలు, లైన్లు తదితర సమస్యలను సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వినియోగదారులు సూపరింటెండింగ్ ఇంజనీర్ సామ్యానాయక్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను ఓర్పుగా విన్న ఎస్ఈ.. వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన సాంకేతిక, న్యాయపరమైన ప్రక్రియలను వివరించారు. "సాధ్యమైన పనులను 15 రోజుల్లో పూర్తి చేసి సమస్యలకు పరిష్కారం చూపుతాం" అని ఎస్ఈ హామీ ఇవ్వడంతో గ్రామాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల నుంచి నేరుగా సమస్యలను స్వీకరించి, వాటికి పరిష్కార మార్గాలను సూచించడంతో కార్యక్రమం సత్ఫలితాలిచ్చింది. కార్యక్రమంలో ఏడీఈ రాజేశ్వరరావు, ఏఈ కొర్రా లక్ష్మణ్ నాయక్, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, విద్యుత్ వినియోగదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గట్లనర్సింగాపూర్ గ్రామపంచాయతీ స్థలాన్ని గ్రామపంచాయతీకే కేటాయించాలి



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 7 (పీపుల్స్ డైరీ ):** గట్లనర్సింగాపూర్ గ్రామపంచాయతీకి చెందిన 6 గుంటల స్థల సమస్యను పరిష్కరించి,ఆ స్థలాన్ని గ్రామపంచాయతీకే కేటాయించాలని కోరుతూ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలోని స్థలం గ్రామ అవసరాలకు ఎంతో కీలకమని, దానిని తక్షణమే పంచాయతీకి కేటాయించాలని కోరారు. వినతిపత్రంపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్, ఈ సమస్యపై వెంటనే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొడిగె శ్రీనివాస్, వార్డు సభ్యులు బొల్లంపల్లి రాజయ్య, కాసనగొట్టు సాయిరాం, అంగిడి చంద్రబాబు, బొల్లంపల్లి సుశాంత్, చల్లూరి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు

### సర్పంచ్ గజ్జెల సృజన రమేష్



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 7 (పీపుల్స్ డైరీ ) :** వంగర ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎన్‌పీటీసీఎల్ జిల్లా సూపరింటెండెంట్ సోమవారం వంగర గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గజ్జెల సృజన రమేష్ గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో ఉన్న లూజ్ పోల్స్, విద్యుత్ స్తంభాల సమస్యలు, కొత్త విద్యుత్ కనెక్షన్ల అవసరం, స్ట్రీట్ లైట్లకు సంబంధించిన సమస్యలు, విద్యుత్ వైర్లకు సంబంధించిన సమస్యలు తదితర అంశాలను సర్పంచ్ వివరంగా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా సమస్యలను పరిశీలించి, వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎన్‌పీటీసీఎల్ జిల్లా సూపరింటెండెంట్ హామీ ఇచ్చారు. గ్రామంలో విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తామని సర్పంచ్ గజ్జెల సృజన రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఒల్లాల రమేష్, వార్డ్ సభ్యులు మారం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణకు వినతి



**శంకరపట్నం సెప్టెంబర్ :07 పీపుల్స్ డైరీ:** మండల కేంద్రంలో కేశవపట్నం అంబేద్కర్ చౌరస్తా నుండి కరీంపేట వెళ్లే దారిని విస్తరించాలని కరీంపేట మాజి ఎంపిటిసి గాండ్ల తిరుపతి, బిజెపి మండల ఉపాధ్యక్షుడు రాసమల్ల శ్రీనివాస్ లు గ్రామ ప్రజల పక్షాన సోమవారం ప్రజావాణిలో ఎంపిడిఓ అనితకు వినతి పత్రం ఇచ్చారు. కేశవపట్నం అంబేద్కర్ చౌరస్తా నుండి జెడ్పి హైస్కూల్ వరకు గల దారి ఇరుకుగా ఉండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇట్టి మార్గం నుండి వీణవంక, జమ్మికుంట, శంకరపట్నం మండలాల నుండి హైదరాబాదుకు నిత్యం రాకపోకలతో రద్దీగా ఉంటుందని, పలు సందర్భాలలో ప్రయాణికులు ప్రమాదాల భారీన పడి ఇబ్బందులు పడుతూ ముఖ్యంగా కరీంపేట గ్రామ ప్రజలు ప్రయాణ సమయంలో ప్రమాదాల భారీన పడి అవిటి వారుగా మారుతున్నారని, ప్రజల భద్రతకు సంబందించిన ఇట్టి సమస్యను అత్యవసరంగా భావించి అంబేద్కర్ చౌరస్తా నుండి కేశవపట్నం జెడ్పి హైస్కూల్ వరకు రోడ్డు వెడల్పు చేయాలని కోరారు.

# ఎమ్మెల్సీ తాత మధుపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చాగంటి వెంకటేష్ డిమాండ్**



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 07, (పీపుల్స్ డైరీ ) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం రోజుశాసనసభాపతి అయిన గడ్డం ప్రసాద్ కుమార్ పై బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అయిన తాత మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు మండిపడ్డారు. ఈ సందర్భంగా చాగంటి వెంకటేశ్వర్లు డిమాండ్ చేస్తూ.గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి అవమానించిన ఎమ్మెల్సీ తాత మధుపైన తక్షణమే ఎస్సీ ఎస్టీ కేసు పెట్టాలని, అతనిపై తగిన చర్యలు తీసుకోని, అతనిని వెంటనే ఎమ్మెల్సీ పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పచ్చునూరి కరుణాకర్, అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు ఎల్కపల్లి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు సాతూరి ప్రశాంత్, ఎల్కపల్లి రాకేష్, గొర్రె ప్రేమ్ చంద్, లింగం కృష్ణ, మిడిదొడ్డి సదానందం, బొల్లంపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు బకాయిలు విడుదల చేయాలి..


**పోలీసుల తీరుపై నిరసన..కర్ణ కంటి నరేష్ -బీజేవైఎం రాష్ట్ర నాయకుడు**



**అక్కన్నపేట. మండలం: (పీపుల్స్ డైరీ) సెప్టెంబర్ 7 :** అక్కన్నపేట పోలీస్‌స్టేషన్ వద్ద సోమవారం బీజేవైఎం రాష్ట్ర నాయకుడు కర్ణకంటి నరేశ్ నిరసన తెలిపారు. చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా అక్కన్నపేట పోలీసులు బీజేవైఎం నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి నిర్బంధించడాన్ని ఆయన ఖండించారు. విద్యార్థులకు రావాల్సిన రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కుండే గణేశ్ పిలుపు మేరకు చలో అసెంబ్లీ కార్యక్రమం చేపట్టినట్లు నరేశ్ తెలిపారు. విద్యార్థుల హక్కుల కోసం ఉద్యమిస్తున్న నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం ప్రభుత్వ పిరికితనానికి నిదర్శనమన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలతో రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే బకాయిలు విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో బీజేవైఎం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అరెస్టయిన వారిలో బీజేవైఎం అక్కన్నపేట మండల అధ్యక్షుడు సలేంద్ర తిరుపతి ఉన్నారు.


# త్రీ ఫేజ్ డీటీఆర్‌తో కరెంట్ కష్టాలకు చెక్

**మంత్రి పొన్నంకు సర్పంచ్ దాము, గ్రామస్థుల కృతజ్ఞతలు...**



**అక్కన్నపేట మండలం: (పీపుల్స్ డైరీ) సెప్టెంబర్ 7 :** గౌరవెల్లి గ్రామంలోని ఎస్సీ, వడ్డెర కాలనీల్లో మంచినీటి బోరుబావులకు విద్యుత్ సరఫరా సమస్యకు త్రీ ఫేజ్, సింగిల్ ఫేజ్ డీటీఆర్‌ల ఏర్పాటుతో చెక్ పడింది. సమస్యను సర్పంచ్ పాండ్రాల దాము మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి డీటీఆర్‌లను మంజూరు చేయించారు. విద్యుత్ అధికారులు సోమవారం స్తంభాలకు డీటీఆర్‌లను బిగించి అందుబాటులోకి తీసుకువచ్చారు. కొన్నేళ్లుగా బోరుబావులకు ప్రత్యేక విద్యుత్ సరఫరా లేకపోవడంతో తరచూ ఫీజు వైర్లు కాలిపోవడం, సమయానికి నీరు అందక కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. డీటీఆర్‌ల ఏర్పాటుతో సమస్య పరిష్కారం కావడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఎస్టీ కాలనీలోనూ మూడు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దాము మాట్లాడుతూ.. గత పాలకుల హయాంలో గౌరవెల్లి గ్రామం అభివృద్ధిలో వెనుకబడిందన్నారు. మంత్రి పొన్నం సహకారంతో గ్రామంలోని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. డీటీఆర్‌లు మంజూరు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, వెంటనే వాటిని ఏర్పాటు చేసిన విద్యుత్ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# శంకరపట్నంలో ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మ దహనం



**శంకరపట్నం సెప్టెంబర్ : 07 పీపుల్స్ డైరీ:** అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం రోజున శంకరపట్నం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బండారి తిరుపతి ఆధ్వర్యంలో, కేటీఆర్ ఎమ్మెల్సీ మధు దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బండారి తిరుపతి, సొసైటీ చైర్మన్ బసవయ్య గౌడ్ మాట్లాడుతూ రాజ్యాంగ పదవుల్లో ఉన్న శాసనసభ సభాపతిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. స్పీకర్ ను అవమానించేలా వ్యాఖ్యలు చేసిన మధుపై చర్యలు తీసుకోవాలన్నారు. కేటీఆర్, మధు ఇద్దరూ దళిత వ్యతిరేకులనేని ఆయన విమర్శించారు. కేటీఆర్ అహంకారపూరితమైన ధోరణిని ఎమ్మెల్సీ మధు కూడా పుణికిపుచ్చుకొని సంస్కారహీనంగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కీసర సంపత్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, చంద్రశేఖర్ రెడ్డి, మధుకర్ , మాజీ చైర్మన్లు ఉప్పుగళ్ల మల్లారెడ్డి, కోరెం రాజిరెడ్డి, సదానందం, పవన్ కుమార్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల పై వ్యవహరించిన తీరు పై మాజీ ఎమ్మెల్యే గండ్ర నిరసన

**ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అరెస్ట్ చేస్తారా..**



**భూపాలపల్లి సెప్టెంబర్ 7 పీపుల్స్ డైరీ..** కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనకు నిరసనగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీశ్‌రావు బిఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు నల్ల టీషర్టులు ధరించి అసెంబ్లీకి వెళ్తున్న సమయంలో పోలీసులు అడ్డుకోవడంతో పాటు అనుచ్చితంగా వ్యవహరించిన తీరును, మహిళా ప్రజాప్రతినిధులు అని చూడకుండా వారి పట్ల ప్రవర్తించిన తీరును మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి భూపాలపల్లి కలెక్టరేట్ ఎదుట ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.అదే విదంగా నియోజకవర్గ మండలాలు అయిన చిట్యాల, మొగుళ్ళపల్లి, శాయంపేట,రేగొండ భూపాలపల్లి,టేకుమట్ల మండల కేంద్రాల్లో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతు. ప్రజల తరుపున ప్రజా సమస్యలపై ప్రశ్నస్తే అరెస్ట్ లు చేస్తారా ప్రశ్నించే గొంతుకలను అడ్డుకోవడం ప్రజా స్వామ్యం లో ఎక్కడ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం ఐయ్యింది కాబట్టి వైపళ్యలు ప్రజలకు తెలియకుండా ఆపడం కొరకు చేస్తున్న ప్రయత్నం తప్ప ఏమి లేదన్నారు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు ఎప్పుడు నెరవేర్చుతారని ప్రజలు అగుగుతున్నారు.. చదువుకునే పిల్లలు ఫీజు రియాంబర్స్ మెంట్ కోసం రోడ్డు ఎక్కుతున్న కాంగ్రెస్ ప్రభుత్వనికి కనీస విజ్ఞత లేకపోతే ఎలా అని మండిపడ్డారు.. ప్రభుత్వం వైపాళ్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతిపక్షల ప్రజాస్వామ్య హక్కు హక్కు అడ్డుకునే అధికారం ఎవరికీ లేదన్నారు..

# కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ సమరభేరి

- **కలెక్టర్ కి ప్రభుత్వం హామీలను అమలు చేయాలని వినతి పత్రాలు సమర్పించిన ప్రజలు...**
- **మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి**



**భూపాలపల్లి సెప్టెంబర్ 7 పీపుల్స్ డైరీ..** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వెయ్యి రోజుల దగా పాలనపై బిఆర్ఎస్ సమరభేరి కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ (ప్రజావాణి) కార్యక్రమంలో ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రీవెన్స్ కార్యక్రమంలో అర్హులైన పేద ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళలు,వికలాంగులకు పెన్షన్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తులను సమర్పిం చారు. అదేవిధంగా అర్హత ఉన్నప్పటికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాని పేద కుటుంబాల నుంచి దరఖాస్తులు స్వీకరించి జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలు తమ సమస్యలపై వినతిపత్రాలు అందించేందుకు పెద్ద సంఖ్యలో కలెక్టరేట్‌కు తరలిరావడంతో కార్యాలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. తమ సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని కోరుతూ ప్రజలు కలెక్టర్కి వినతిపత్రాలు సమర్పించారు.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**రేగొండ తహసీలార్ కు వినతి పత్రరా సమర్పించిన బీ ఆర్ ఎస్ నాయకులు**



**రేగొండ సెప్టెంబర్ 7 పీపుల్స్ డైరీ..**కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, వెయ్యి రోజుల పాలనలో అన్నివర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు సోమవారం రేగొండ మండల తహసీల్దార్ శ్వేతా రావు కు మండల బీ ఆర్ ఎస్ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారెంటీల పేరుతో నమ్మించి అధికారంలోకి వచ్చిందన్నారు. 100 రోజుల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని చెప్పి వెయ్యి రోజులు పూర్తి అయిన ఇప్పటి దాకా ఒక్క హామీ పూర్తిగా అమలు చేయ లేదని విమర్శించారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం, తులం బంగారం, స్కూటీలు, రైతుల పంటకు రక్షణ రైతు భరోసా, కొరత లేకుండా ఎరువుల పంపిణీ, పంటలకు బోనస్, 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12 వేలు, ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు, అర్హులైన నిరుద్యోగ యువతకు, నిరుద్యోగ భృతి, ఉద్యోగం, జాబ్ క్యాలెండర్ అమలు చేయాలని, విద్యార్థులకు విద్యా భరోసా, పెండింగ్ ఫీజు బకాయిల చెల్లింపు వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు, బీడీ కార్మికులకు పెంచిన రూ .4 వేలు పెన్షన్, ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.12 వేలు,బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, విద్యార్థి, యువజన, రైతు వంటి వర్గాలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో రేగొండ మండల అధ్యక్షులు అంకం రాజేందర్, బీ ఆర్ ఎస్ జిల్లా నాయకులు హింగే మహేందర్, కోలేపాక భిక్షపతి,సామల పాపిరెడ్డి,పగడాల ఐలయ్య, ముద్దామాళ్ళ సమ్మయ్య, గంజి రజిని కాంత్, ప్రశాంత్ రావు,మాదాడి కర్ణాకర్ రెడ్డి, భద్రయ్య,అశోక్,

**బీఆర్ఎస్ శ్రేణుల ఆందోళన**

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ ఆ పార్టీ ఆధ్వర్యంలో పరకాల భూపాలపల్లి రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. దాదాపు అరగంటసేపు రాస్తారోకో, ఆందోళన చేయడంతో వాహనాలు నిలిచిపోయాయి. రేగొండ పోలీసులు అక్కడికి చేరుకుని ఆందోళనను విరమింపజేశారు.

# ఆరు గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజావాణిలో ఫిర్యాదు

- **కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బిఆర్ఎస్ ధ్వజం...**
- **కేటీఆర్,హరీష్ రావుల అరెస్టుకు నిరసనగా చిగురుమామిడిలో భారీ ధర్నా...**



**చిగురుమామిడి,సెప్టెంబర్ 07(పీపుల్స్ డైరీ):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 420అబద్ధపు హామీలను విస్మరించిందని,రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన 6గ్యారంటీలను బేషరతుగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో చిగురుమామిడి మండల కేంద్రంలో సోమవారం భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు.హుస్నాబాద్ నియోజకవర్గ మాజీఎమ్మెల్యే ఓడితల సతీష్ కుమార్ ఆదేశాల మేరకు,చిగురుమామిడి మండల కేంద్రంలో మామిడి అంజయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా బిఆర్ఎస్ నాయకులు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వానికి వారి హామీలను గుర్తు చేస్తూ రాతపూర్వక ఫిర్యాదును అందజేశారు.ప్రజా సంక్షేమాన్ని తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఈ సందర్భంగా నాయకులు తీవ్రంగా ఎండగట్టారు.అనంతరం మండల కేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు.అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతున్న బిఆర్ఎస్ కీలక నాయకులు, ఎమ్మెల్యేలు కల్వకుంట్ల తారక రామారావు, తన్నీరు హరీష్ రావులను ప్రభుత్వం కావాలనే అవమానించి, అక్రమంగా అరెస్టు చేసిందని మండిపడ్డారు.ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకే ఈ అరెస్టులకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అక్రమంగా అరెస్టు చేసిన కేటీఆర్, హరీష్ రావులను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ నిరసన,ధర్నా కార్యక్రమంలో మండల ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు సర్వర్ భాష,గ్రామ శాఖ అధ్యక్షులు కత్తుల రమేష్, బుర్ర తిరుపతి, సన్నీల్ల మల్లేశం, మాజీ ఎంపిటిసి మిట్టపల్లి మల్లేశం, మాజీ కోఆప్షన్ సభ్యులు మక్బూల్ పాషా,మాజీసర్పంచ్‌లు బెజ్జంకి లక్ష్మణ్, బోయిని శ్రీనివాస్, మాజీఉపసర్పంచ్ మల్లికార్జున్ రెడ్డి,మహంకాళి కొమురయ్య, కాశబోయిన రాజు యాదవ్, చెరుకు సంజీవ్,పెనుకుల సురేష్, రమేష్, ఉమామహేశ్వర్ రెడ్డి, నిలిగొండ దశరథం, కాశరాజు ఆంజనేయులుతో పాటు పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

# మిల్లెట్లతో ఆరోగ్యం... మట్టితో పర్యావరణ పరిరక్షణ

**పోతారం(ఎస్) హైస్కూల్లో ఘనంగా ఎకో క్లబ్ కార్యక్రమాలు**



**హుస్నాబాద్. టౌన్: (పీపుల్స్ డైరీ) సెప్టెంబర్ 7** చిరుధాన్యాలతో ఆరోగ్య పరిరక్షణ.. మట్టి వినాయకుడితో పర్యావరణ సంరక్షణ.. ఇలా రెండు సందేశాలను విద్యార్థులకు అందిస్తూ పోతారం(ఎస్) జెడ్పీహెచ్ఎస్‌లో సోమవారం నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో ఎకో క్లబ్ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మిల్లెట్ ఫుడ్ ఫెస్టివల్‌తో పాటు ఎకో ఫ్రెండ్లీ గణేష్ కార్యక్రమాన్ని నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాలలోని 130 మంది విద్యార్థుల్లో సుమారు 50 శాతం మంది మిల్లెట్ ఫుడ్ ఫెస్టివల్‌లో పాల్గొని చిరుధాన్యాలతో తయారు చేసిన వివిధ రకాల వంటకాలను ప్రదర్శించారు. పాఠశాల హెచ్ఎం, మండల విద్యాధికారి బండారి మనీల సందర్శించి విద్యార్థులు తయారు చేసిన వంటకాలను పరిశీలించి, రుచి చూసి అభినందించారు. చిరుధాన్యాలతో తయారు చేసిన స్నాక్స్, చపాతీలు తదితరాలను ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.ఎకో క్లబ్ ఇన్‌చార్జి వెల్దండి ఆత్మలింగం మాట్లాడుతూ ప్రస్తుత ఆహారపు అలవాట్లకు ప్రత్యామ్నాయంగా చిరుధాన్యాలను తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బియ్యంతో పోలిస్తే మిల్లెట్లలో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయని, వాటిని ఆహారంలో భాగం చేసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చని వివరించారు. ఉత్తమ వంటకాలు తయారు చేసిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ఆరు కన్సొలేషన్ బహుమతులు అందజేశారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానించారు. విద్యార్థులు చదువులో రాణించి సమాజంలో మంచి పేరు, ఉన్నత హోదా సాధించాలని ఎంఈఓ మనీల సూచించారు. అనంతరం విద్యార్థులతో మట్టి వినాయక విగ్రహాలను తయారు చేయించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల నిమజ్జనం వల్ల నీటి కాలుష్యంతో పాటు జలచరాలకు హాని కలుగుతుందని, అందుకే పర్యావరణహితమైన మట్టి వినాయకులను వినియోగించాలని ఎకో క్లబ్ ఇన్‌చార్జి వెల్దండి ఆత్మలింగం అవగాహన కల్పించారు. సెల్ఫీ ఫొటో అటెండెన్స్ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుమ్మా, నేతాజీ, రఫీ, సుధర్మ, విమల, జ్యోతి, స్వప్న, మోహన్‌రెడ్డి, రజిత, రిటైర్డ్ ఉపాధ్యాయుడు రాములు, పాఠశాల విద్యార్థులు, పోషకులు ,తదితరులు పాల్గొన్నారు .

# 420 హామీలు అమలు చేయాలి

## బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి మోతే కరుణాకర్ రెడ్డి

**గణపురం, సెప్టెంబరు 7 (పీపుల్స్ డైరీ) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలు, 13 డిక్లరేషన్లు, ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి మోతే కరుణాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఇన్చార్జి ఎంపిటిఓ శ్రీకాంత్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడారు. మహిళలకు నెలకు రూ.2,500, రైతు భరోసా, రైతు కూలీలకు రూ.12 వేలు, ఇందిరమ్మ ఇళ్లు, నిరుద్యోగ భృతి, రూ.4 వేల పింఛన్ తదితర హామీలను అమలు చేయాలని కోరారు. విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించాలని, గ్రామంలో నిలిచిపోయిన పారిశుధ్య పనులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. హామీల అమలుపై ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టడం నిలిపివేయాలని పేర్కొన్నారు.

# భద్రకాళి అమ్మవారికి చీరె సారె సమర్పణ...

## శ్రీ లక్ష్మీ శ్రీనివాస సేవా ట్రస్ట్ సభ్యుల భారీ ర్యాలీ




**మట్టెవాడ, సెప్టెంబర్ 07 (పీపుల్స్ డైరీ) :** రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని శ్రీ లక్ష్మీ శ్రీనివాస సేవా ట్రస్ట్ చైర్మన్ గాంతి కృష్ణారెడ్డి అన్నారు. వరంగల్ నగరంలోని చారిత్రక శ్రీ భద్రకాళి అమ్మవారికి మహబూబాబాద్ కు చెందిన శ్రీ లక్ష్మీ శ్రీనివాస సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో చీరె సారె పూలు పండ్లు వివిధ రకాల ప్రసాదాలు సమర్పణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. నగరంలోని పోచమ్మ మైదాన్ నుంచి శ్రీ భద్రకాళి అమ్మవారి దేవాలయం వరకు మహబూబాబాద్, ఖమ్మం, భూపాలపల్లి, మంచిర్యాల వరంగల్ ప్రాంతాల కు చెందిన సుమారు 400 మంది మహిళలు కోలాటాలు నృత్యాలతో భక్తి పాటలతో భజనలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ 12 సంవత్సరాల క్రితం శ్రీ లక్ష్మీ శ్రీనివాస సేవా ట్రస్ట్ ఏర్పాటు చేశామన, గత మూడు సంవత్స రాలుగా శ్రీ భద్రకాళి అమ్మవారికి శ్రావణమాసం సందర్భంగా చీర సారె సమర్పించే కార్యక్ర మాన్ని నిర్వహి స్తున్నామని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ఉపాధ్యక్షురాలు కాట్రగడ్డ నాగజ్యోతి, కోశాధికారి వసంత, ప్రధాన కార్యదర్శి రజనీకర్ రెడ్డి, కె.సమత, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలి



**నర్సంపేట, సెప్టెంబర్ 7 (పీపుల్స్ డైరీ) :** నర్సంపేట నియోజకవర్గ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సీఐ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిద్దగోని జయశ్రీని తన కార్యాలయంలో గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జిల్లా వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పుష్ప గుచ్చములతో సోమవారం సత్కరించారు. ఈ సందర్భంగా గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ అనంతుల రమేష్ గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికుల సమస్య లు పరిష్కారం చేయాలన్నారు.తాటి, ఈత చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని,ఇతర కులాల వారికి లైసెన్స్ లు ఇవ్వకూడదని, గౌడ కులస్థులు దరఖాస్తు చేసుకున్న వారందరికీ వారం రోజుల్లో సభ్యత్వం ఇవ్వాలని తెలియ చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గొపగాని వెంకట్ గౌడ్,సలహాదారులు సొల్తీ సారయ్య గౌడ్,రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జి కందుల శ్రీనివాస్ గౌడ్,జిల్లా కోశాధికారి మర్ద గణేష్ గౌడ్,గంప రాజేశ్వర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు తాబేటి శ్రీనివాస్ గౌడ్, గౌడ్,చెన్నారావుపేట మండల అధ్యక్షులు గోడిశాల మల్లయ్య గౌడ్, దుగ్గొండి మండలం అధ్యక్షులు తడుక కొమురయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి ఆలయ పునర్నిర్మానానికి భూమిపూజ



**గణపురం, సెప్టెంబర్ 07 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండల కేంద్రంలోని గ్రామస్తుల ఆరాధ్యదైవంగా భావించే గ్రామ దేవత పోచమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక చొరవతో సోమవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు శ్రీమాన్ వేణుగోపాల చార్యులు వేదమంత్రాలతో ఆలయ విశ్వ కర్మ పూజారుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కటుకూరి శ్రీనివాస్, గ్రామస్తులు బత్తిని శివశంకర్ గౌడ్, మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, దూలం కుమారస్వామి, వడ్లకొండ నారాయణ, పాశికంటి రామకృష్ణ, పుప్పాల రామారావు, విశ్వ కర్మ కుల సంఘం నాయకులు చిలుమోజు భాస్కర్, రాజు, శంకర్, బాలాజీ నవీన్, పుప్పాల రామారావు తదితరులు పాల్గొన్నారు.






# వినాయక చవితి, నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు చేయాలి!

## 13వ తేదీలోగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి:- వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షలో కమిషనర్ వెంకన్న

**మట్టెవాడ, సెప్టెంబర్ 7 (పీపుల్స్ డైరీ):** వినాయక చవితి పండగను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని బల్దియా కమిషనర్ టి.వెంకన్న అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో వివిధ విభాగాల ఉన్నతాధికారులతో వినాయక చవితి, నిమజ్జన ఏర్పాట్లపై కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పండగ నిర్వహణ, నిమజ్జన కార్యక్రమాలను సమర్థ వంతంగా చేపట్టేందుకు పలు కీలక సూచనలు చేశారు. వినాయక చవితితో పాటు నిమజ్జన కార్యక్రమానికి సంబంధించి పారిశుద్ధ్యం, విద్యుత్ దీపాల ఏర్పాటు, తాగునీటి వసతి, చెరువుల్లో గుర్రపు డెక్క తొలగింపు, క్రేన్లకు ఇంధన సరఫరా తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. సెప్టెంబర్ 13వ తేదీలోగా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి సంసిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. గణేష్ విగ్రహాలు తరలించే ప్రధాన మార్గాల్లో రహదారులపై ఉన్న గుంతలు, ప్యాచ్ వర్క్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, గత సంవత్సరం చేపట్టిన ఏర్పాట్లను సమీక్షించి అవసరమైన చోట మరింత మెరుగైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. వినాయక మండపాల వద్ద ప్రత్యేక చెత్త బిన్లు ఏర్పాటు చేసి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించి నిర్వాహకులకు ముందస్తుగా నోటీసులు జారీ చేయాలని, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు క్షేత్రస్థాయిలో మండపాలను నిరంతరం పర్యవేక్షిస్తూ చెత్త సేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. నిమజ్జన ప్రదేశాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా డీఆర్ఎఫ్, రెస్క్యూ, మత్స్య శాఖ సిబ్బంది బోట్లతో సిద్ధంగా ఉండాలని కమిషనర్ సూచించారు. అలాగే హార్టికల్చర్ విభాగం సమన్వయంతో విగ్రహాలు తరలించే మార్గాల్లో వాహనాలకు, భక్తులకు ఇబ్బంది కలిగించే పెద్ద చెట్ల కొమ్మలను ముందుగానే తొలగించాలని అన్నారు. పండగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ టి.వెంకన్న స్పష్టం చేశారు. సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ రాజ్‌కుమార్, జిల్లా అగ్నిమాపక అధికారి శంకర్‌లింగం, ముఖ్య హార్టికల్చర్ అధికారి లక్ష్మారెడ్డి, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్నరాణి, సమ్మయ్య, కార్యదర్శి అనిల్ కుమార్, ఆరోగ్య అధికారి డాక్టర్ రాజేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం పెంచాలి!

**మట్టెవాడ, సెప్టెంబర్ 7 (పీపుల్స్ డైరీ):** ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులు, దరఖాస్తులను సత్వరమే పరిష్కరించి మెరుగైన పౌర సేవలు అందించడమే బల్దియా ప్రధాన లక్ష్యమని కమిషనర్ టి.వెంకన్న అన్నారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం, జాప్యాన్ని సహించేది లేదని అధికారులను స్పష్టం చేశారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య స్వభావాన్ని బట్టి సంబంధిత విభాగాలకు పంపించి, అధికారులు పరస్పర సమన్వయంతో, మానవతా దృక్పథంతో నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. గత వారం ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కార పురోగతిని విభాగాల వారీగా కమిషనర్ సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించి, సంబంధిత ఫిర్యాదు దారులకు



సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్నరాణి, సమ్మయ్య, సెక్రటరీ అనిల్‌బాబు, హార్టికల్చర్ అధికారి లక్ష్మారెడ్డి, పన్నుల అధికారి రామకృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.

# తరాల మధ్య పేదరికం కొనసాగింపునకు బాల్యవివాహాలే కారణం : గుండు సుధారాణి



**మట్టెవాడ, సెప్టెంబర్ 07 (పీపుల్స్ డైరీ):** చిన్న వయసులో పెండ్లి చేసుకున్న వారిలోనే గృహహింస అధికమని స్థూలంగా పరిశీలిస్తే తరాల మధ్య పేదరికం అదేవిధంగా కొనసాగింపు ఉండేందుకు, తద్వారా సమాజంలో మహిళలను అట్టడుగు స్థాయిలో ఉంచేందుకు బాల్యవివాహాలు దోహదం చేస్తున్నాయని కుడా చైర్ పర్సన్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. సోమవారం రామన్నపేటలోని క్యాంపు కార్యాలయంలో సీనియర్ వైద్యులు డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన సామాజిక చైతన్య సదస్సులో సుధారాణి పాల్గొని బాల్యవివాహాల నివారణకై రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండకుండా అమ్మాయికి 21 సంవత్సరాలు నిండకుండా అబ్బాయికి వివాహం చేయడం చట్టరీత్యా నేరమని ఎంతటి వారినైనా శిక్షించే హక్కు చట్టాలకు ఉందని హెచ్చరించారు. ఈ విషయమై తమ తమ కుటుంబాలలో, సంబంధించిన కుల సంఘాలలో అవగాహన కల్పించాలని కోరారు. చిన్న వయసులో గర్భధారణ, కుటుంబంలో ప్రధాన పాత్ర పోషించాల్సి రావడం, వ్యక్తిగతంగా సమాజపరంగా స్త్రీలకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల సంఘం నాయకురాలు వెనుగంటి శుభ, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ పాల్గొన్నారు.

# వర్షాలు కురవాలని కట్ట మైసమ్మ వద్ద మొక్కలు

**గోవిందరావుపేట, సెప్టెంబర్ 7 (పీపుల్స్ డైరీ) :** లక్నవరం ఆయకట్టు సరస్సులో వర్షాలు సరిగా కురవక సరస్సులో నీటిమట్టం చేరకపోవడంతో మండల పరిధి గాంధీనగర్ కు చెందిన రైతులు లక్నవరం సరస్సు పై ఉన్న కట్ట మైసమ్మకు ఆదివారం వర్షాలు కురిసి సరస్సు నిండాలని మైసమ్మ తల్లిని వేడుకుంటూ రైతులు గొర్రెపోతుతో మొక్కలు చెల్లించుకున్నారు.



# వినాయకుల నిమజ్జనానికి చెరువులను పరిశీలించిన చైర్‌పర్సన్

**నర్సంపేట, సెప్టెంబర్ 7 (పీపుల్స్ డైరీ) :** నర్సంపేట మున్సిపల్ పరిధిలోని దామర చెరువు, మాదన్నపేట చెరువులను సోమవారం మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్, నర్సంపేట మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా, నర్సంపేట టౌన్ సీఐ ముస్క శ్రీనివాస్‌తో కలిసి మున్సిపల్



చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు ఆశించిన మేరకు కురవకపోవడంతో నర్సంపేట మున్సిపల్ పరిధిలో వినాయకుల నిమజ్జనం కొరకు ఉపయోగించే దామర చెరువు నీటి మట్టం పూర్తిగా అడుగంటినట్లు తెలిపారు. నవరాత్రులు ఘనంగా పూజలు అందుకున్న గణనాథులను నిమజ్జనం చేసుకునే కొరకు భక్తులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, వినాయకుడి నిమజ్జనాలు సజావుగా నిర్వహించుకునే కొరకు మాదన్నపేట చెరువులోని కొంత భాగాన్ని పరిశీలించినట్లు తెలిపారు. గ్రామస్తులు అధికారుల సహకారంతో నిమర్జనానికి ఎలాంటి ఆటంకాలు జరగకుండా మాదన్నపేట చెరువులో వినాయకుల నిమర్జనాలను చేసుకునే విధంగా చర్యలు చేపడతామన్నారు, అదే విధంగా పర్యవరణానికి, కాలుష్యానికి హాని కలగకుండా మున్సిపల్ పరిధిలో సాధ్యమైనంత వరకు మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని వినాయక నవరాత్రి ఉత్సవాల కమిటీ సభ్యులను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ చంద్రమౌళి, స్థానిక కౌన్సిలర్ కొత్తకొండ మేఘన-శ్యాంరాజ్, కౌన్సిలర్లు ముత్తినేని వెంకన్న, బీరం భరత్ రెడ్డి, ఏపూరి శ్రీనివాస్ రెడ్డి, ఎలకంటి విజయ్ కుమార్, సలావుద్దీన్ ఆయూబ్ ఖాన్, పొన్నాల మనీషా-ప్రకాష్, శ్రీరామోజు రోజారాణి, ఇస్లావత్ రామాగోపి నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పంబి వంశీకృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, 9వ వార్డు అధ్యక్షులు మేరుగు కిరణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపు మహేందర్ రెడ్డి, భూక్య గణేష్, ఉప్పుల షాలోమ్, చీకటి శివమణి, మున్సిపల్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

# ప్రజావాణిలో 14 దరఖాస్తులు స్వీకరణ



**గోవిందరావుపేట, సెప్టెంబర్ 7 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో 14 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో వరుణ్ కుమార్ తెలిపారు,3 విద్యుత్ శాఖకు సంబంధించిన 2 ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు,2రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తులు3 పెన్షన్లకు సంబంధించిన దరఖాస్తులు, 1 పోలీసు స్టేషన్‌కు సంబంధించిన దరఖాస్తులు,1 ఒకటి విద్యాశాఖకు సంబంధించిన దరఖాస్తు,1 శిశు సంక్షేమ శాఖ దరఖాస్తు మొత్తం 14 దరఖాస్తులు చేసుకున్నారని ఎంపీడీవో వరుణ్ కుమార్ వివరించారు.

# ఉద్యమకారుల ఓదార్పు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ




**మట్టెవాడ, సెప్టెంబర్ 7 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17న జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఓదార్పు యాత్ర పోస్టర్లను ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ ఓడపల్లి శ్యాం కృష్ణ ఆధ్వర్యంలో పోచమ్మ జంక్షన్ లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు ఎండి.చాంద్ పాషా, బోలిశెట్టి అశోక్, ఎర్రం మనోహర్ రావు, చెన్నూరి నటరాజ్, రాంపల్లి శ్రీనివాసచారి, మొలంగూరు నెల్సన్, ఇమ్మడిశెట్టి రాజు, మేకల కృష్ణ, ఉద్యమకారులు దాసరి జనార్ధన్, కొండేటి నారాయణరెడ్డి, లింగంపల్లి నూతన ప్రసాద్, గుంపుల మాలతి లత, దేవుని రాజు, బంక కుమారస్వామి, ఆకుల వెంకటేశ్వర్లు, ఎండి.ఖాదర్, ఇప్ప రాములు, గద్దల జనార్ధన్, గద్దల కుమారస్వామి, ఆవుల నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎస్‌జిఎఫ్ క్రీడలు ప్రారంభం

**చిట్యాల,సెప్టెంబర్ 7 (పీపుల్స్ డైరీ) :** మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలు మంగళవారం జడ్పీహెచ్ఎస్ చిట్యాల ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో నిర్వహిస్తున్నామని చిట్యాల మండల స్థాయి ఎస్జిఎఫ్ చైర్మన్ మండల విద్యాధికారి కొడెపాక రఘుపతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మండల స్థాయి ఎస్జీఎఫ్ క్రీడల ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఫిజికల్ డైరెక్టర్ సూధం సాంబమూర్తి వ్యవహరిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్గనైజింగ్ సెక్రటరీ మాట్లాడుతూ అండర్ 14 అండర్ 17 విభాగాలలో బాల బాలికలకు కబడ్డీ ఖోఖో వాలీబాల్ క్రీడలలో ఎంపికలు ఉంటాయని తెలిపారు. క్రీడా పోటీలలో ప్రభుత్వ ప్రైవేటు కేజీబీవీ మోడల్ సోషల్ వెల్ఫేర్ మేనేజ్మెంట్లలో చదువుతున్న విద్యార్థులు క్రీడా పోటీలలో పాల్గొనవచ్చని ఎస్జిఎఫ్ క్రీడల నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలో విధులు నిర్వహిస్తున్న ఫిజికల్ డైరెక్టర్లు టి స్వరూపరాణి బండి ప్రసాద్ నూకల లింగయ్య గాజర్ల శ్రీనివాస్ ఉమా అశోక్ వెన్నెల శారద నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకోవాలి




**చిట్యాల, సెప్టెంబర్ 7 (పీపుల్స్ డైరీ) :** మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో నీటి సమస్య కరెంట్ సమస్యతో ప్రజలు మహిళలు గర్భిణీలు బాలింతలు ఇబ్బంధులు పడుతున్నారని వెంటనే సంబంధించిన అధికారులు సమస్య పరిష్కరించాలని పట్టించుకోని అధికారులపై స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్యప్రభుత్వాన్ని కోరారు. అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నీటి సమస్య కరెంట్ సమస్య పరిష్కరించాలని ప్రజావాణిలో ఎంపిడిఓకు వినతి పత్రం అందజేశారు. అనంతరం మల్లయ్య మాట్లాడుతూ గత 15 రోజుల నుండి మిషన్ భగీరథ నీళ్ళు సక్రమంగా రావడం లేదని అన్నారు. ఇప్పటికైన సంబంధించిన అధికారులు నీటి సమస్య కరెంట్ సమస్య పరిష్కరించాలని లేనియెడల సమస్యలు పరిష్కరించే వరకు మహిళలతో కలిసీ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. నీటి సమస్య కరెంట్ సమస్యపై స్థానిక ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రచార కార్యదర్శి కట్కూరి రాజు అంబేద్కర్ వాదులు గురుకుంట్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పీఓను కలిసిన బీఆర్ఎస్ నాయకులు



**గణపురం, సెప్టెంబర్ 07 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండలంలోని ఓసీ శ్రీ పీఓ రామ స్వామిని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మోతే కరుణా కర్‌రెడ్డి, పరశురాంపల్లి సర్పంచ్ ఉడుత సాంబయ్య సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామస్వామిని శాలువాతో సత్కరించారు. అనంతరం పరశురాంపల్లి గ్రామంలోని మౌలిక సదుపాయాలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై పీఓతో చర్చించారు. అదేవిధంగా నగరంపల్లి గ్రామంలోని మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించిన అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గ్రామాల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పీఓ రామస్వామి సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు.

## శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఎన్సిసి సర్టిఫికెట్స్



**మొగుళ్ళపల్లి, సెప్టెంబర్ 7 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండుసంవత్సరాల శిక్షణ పూర్తి చేసుకున్న ఎన్సిసి విద్యార్థులకు" ఏ "సర్టిఫికెట్ బహుకరించిన ఎన్సిసి అధికారి గుండెల్లి రాజయ్య, ఈ సందర్భంగా సోమవారం పాఠశాల లో ఏర్పాటుచేసిన సమావేశంలో పాఠశాల ఇంచార్జ్ హెడ్మాస్టర్ భాగ్యశ్రీ మాట్లాడుతూ. ఎన్సిసి లో రెండు సంవత్సరాల శిక్షణ పొంది దేశభక్తిని,నాయకత్వ లక్షణాలను ఆయుధాల వినియోగం లాంటి అంశాలలో మంచి శిక్షణ పొంది మంచి ప్రవర్తనతో ఆర్మీలో చేరి దేశ సేవకు సుముఖంగా ఉండాలని విద్యార్థులకు తెలియజేస్తూ. ఎన్సిసి అధికారి గుండెల్లి రాజయ్యకు అభినందనలు తెలియజేశారు పాఠశాలలో 2024ప్రధానోపాధ్యాయులు పింగిలి విజయపాల్ రెడ్డి, ఎన్సిసి అధికారి గుండెల్లి రాజయ్య చొరవతో ప్రారంభించి మొదటి బ్యాచ్ ని విజయవంతంగా రెండు సంవత్సరాల శిక్షణ పూర్తి" చేసి "ఏ" సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులను అభినందించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ,సర్పంచ్ చాట్ల విజయ రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు అందిన అవకాశాలను వినియోగించుకొని క్రమశిక్షణతో జీవితంలో రాణించి దేశ సేవలో పాల్గొని తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్రబెల్లి హిమబిందు కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు బి.కుమారస్వామి, జి.అనిల్ కుమార్, ఏవీఎల్. కళ్యాణి, ఎం రాజు, డి పద్మ, జి విజయ భాస్కర్, శ్రీకల, అటెండర్ మజార్ ఎన్సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

# స్పీకర్‌ను అవమానించడమంటే రాజ్యాంగాన్ని అవమానించినట్లే..!

### మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ



**మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 7 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మొగుళ్ళపల్లి మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో ప్రధాన కూడలిలో. సభాపతి గడ్డం ప్రసాద్‌ను అవమానించేలా అనుచిత పదజాలం వాడినందుకు నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ. స్పీకర్ ను అవమానించడం రాజ్యాంగ విలువలను అవమానించడమే నని రఫీ ఆరోపించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు సభాపతిని అవమానించేలా అనుచిత వ్యాఖ్యలు చేయడం సరియైనవి కావని. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల ఓట్లతో, రాజ్యాంగబద్ధమైన వ్యవస్థ ద్వారా పదవులు పొందిన ప్రజాప్రతినిధులు రాజ్యాంగ విలువలకు, సభా గౌరవానికి, ప్రజాస్వామ్య సంప్రదాయాలకు ఆదర్శంగా నిలవాల్సిన బాధ్యత ఉంది. కానీ అందుకు విరుద్ధంగా వ్యవహరించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే. దళిత సామాజిక వర్గానికి చెందిన స్పీకర్‌ను అవమానించడం అనేది కేవలం ఒక వ్యక్తిని అవమానించడం కాదు సమానత్వం, సామాజిక న్యాయం, గౌరవం వంటి రాజ్యాంగ విలువలను అవమానించినట్లే. ఇలాంటి భాషను, ఇలాంటి ప్రవర్తనను ప్రజాస్వామ్య సమాజం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించకూడదు. కాబట్టి తాతా మధు వ్యాఖ్యలపై సమగ్ర విచారణ జరిపి, సభా నియమాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి. ఆయన ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ప్రజాస్వామ్యానికి సభా గౌరవానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని మేము డిమాండ్ చేస్తున్నాం. ఇది వ్యక్తిగత రాజకీయ పోరాటం కాదు. రాజ్యాంగ పరిరక్షణ కోసం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం చేసే పోరాటం. రాజ్యాంగాన్ని అవమానించేలా, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా వ్యవహరించే ఏ నాయకుడైనా ప్రజల ముందు సమాధానం చెప్పాల్సిందే. రాజ్యాంగం మనకు హక్కులు ఇచ్చింది. ఆ రాజ్యాంగాన్ని కాపాడటం మనబాధ్యత ప్రజాస్వామ్యం మన బలం దాన్ని కించపరిచే వారికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారు. కార్యక్రమంలో మొగుళ్లపల్లి టౌన్ అధ్యక్షులు క్యాతరాజు రమేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి సుదర్శన్ గౌడ్, మంద రవీందర్, తక్కళ్లపల్లి రాజు, మంద సాంబయ్య, మంద సుధాకర్, క్యాతరాజు లింగమూర్తి, పోలినేని లింగారావు, వెంకట్ రెడ్డి భక్కిరెడ్డి, గజ్జి రాజ్ కుమార్, ఓనపాకల లింగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దళిత స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు?

### టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్



**నర్సంపేట, సెప్టెంబర్ 7 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ శాసనసభ స్పీకర్ దళిత బిడ్డ గడ్డం ప్రసాద్ కుమార్‌పై ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు, ఎమ్మెల్సీ పదవి నుండి మధుసూదన్ వెంటనే భర్తరఫ్ చేయాలని తెలంగాణ రాష్ట్ర పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం వరంగల్ రోడ్డు అమరవీరుల స్తూపం వద్ద నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంబి వంశీకృష్ణ, నర్సంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టి మాజీ సీఎం కెసిఆర్, మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, లకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు..అనంతరం టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల నుంచి ఎదిగి తెలంగాణ శాసనసభ వంటి అత్యున్నత రాజ్యాంగ బద్ధమైన వ్యవస్థకు స్పీకర్‌గా సేవలందిస్తున్న దళిత బిడ్డ గడ్డం ప్రసాద్ కుమార్ గౌరవాన్ని కించపరిచే విధంగా బీఆర్ఎస్ నేత ఎమ్మెల్సీ తాతా మధుసుధన్ మాట్లాడటం అత్యంత బాధాకరం మని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చింతల సాంబరెడ్డి, నర్సంపేట మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా, వరంగల్ జిల్లా ఓబీసీ అధ్యక్షులు ఓర్సు తిరుపతి, వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వేముల సాంబయ్య గౌడ్, నర్సంపేట సొసైటీ చైర్మన్ బొబ్బాల రమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ముత్తినేని వెంకన్న, ఎలకంటి విజయ్ కుమార్, బీరం భరత్ రెడ్డి, పొన్నం నరసింహారెడ్డి, కొత్తకొండ మేఘన శ్యాంరాజు, పొన్నాల మనిషా ప్రకాష్, ఏపూరి శ్రీనివాస్ రెడ్డి, శ్రీరామోజు రోజారాణి, బాణాల ప్రసన్న శ్రీనివాస్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరి మురళీ, నర్సంపేట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ధోని కీర్తన, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, నర్సంపేట సొసైటీ డైరెక్టర్ లాక్కార్స్ రమేష్, నర్సంపేట మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గజ్జి రాజు, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, మోటం రవి, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి రమేష్, మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, మాజీ వార్డు మెంబర్ గాజుల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపు మహేందర్, మేరుగు కిరణ్ యాదవ్, కందుకూరి అశోక్, గిరగాని రమేష్, వేల్పుల కృష్ణ, మహాదేవుని రాజువీర్, కాట అఖిల్, స్వామిశెట్టి రాజశేఖర్, నల్లగొండ వంశీ, మాడుగుల రాజేందర్, కొంకిస అరుణ గౌడ్, కటారి ఉత్తమ్, భూక్య గణేష్, ఉప్పుల షాలోమ్, చీకటి శివమణి, సాగర్, రాకేష్, సందీప్, అభి, పట్టణ కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

## శాసనసభ స్పీకర్‌కు క్షమాపణ చెప్పాలి



**చిట్యాల,సెప్టెంబర్ 7 (పీపుల్స్ డైరీ) :** శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు వెంటనే క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండల అధ్యక్షుడు అనిల్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలన వెయ్యి రోజుల పాలనలో పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేసిందని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధిని ఓర్వలేక ప్రతిపక్ష బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ ప్రాంగణంలో దళిత స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న స్వీకరణ గౌరవించాలని చేసిన వ్యాఖ్యలకు బిఆర్ఎస్ ఎమ్మెల్యే లు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎస్సై సతీష్ ధర్నాను విరమింప చేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులను పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పింగిలి జ్యోతి చిలుకల రాజకొమురు అల్లకొండ కుమార్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ గంగాధరి రవీందర్ సర్పంచులు కొడారి అశోక్ నాగమల్లేశ్వర రావు గాజే అశోక్ కర్రు ప్రతాపరెడ్డి కుక్కల సదానందం గోపగాని కొమరయ్య ముద్దేన నాగరాజు వల్లకొండ సమ్మిరెడ్డి నరసయ్య మార్కండేయ తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాలలో బీఆర్ఎస్ శ్రేణుల ధర్నా



**చిట్యాల,సెప్టెంబర్ 7 (పీపుల్స్ డైరీ) :** అసెంబ్లీ గేటు వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకోవడం కేటీఆర్ హరీశ్‌రావు సహా పలువురు బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఆ పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు చిట్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం ఆందోళన చేపట్టారు. మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి సాగర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకు డ్రామాలకు పాల్పడుతోందని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులను అసెంబ్లీకి రాకుండా అడ్డుకున్నంత మాత్రాన తమ పోరాటం ఆగదని ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనను ఎండగడతామని అన్నారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు దుర్మార్గంగా ఉందని ఆయన ఆరోపించారు. మహిళా ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్తున్న సమయంలో పోలీసులు వ్యవహరించిన తీరు తీవ్రంగా ఖండించదగినదని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిలో ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే రాబోయే రోజుల్లో ఆ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దామెర రాజు మాజీ సర్పంచి పుట్టపాక మహేందర్ నాయకులు చిలుముల రమణాచారి మర్రి నరేష్, వేముల హరీష్ వేముల శ్రీను, పుట్టపాక మహేందర్ ఎలగొండ తిరుపతి అన్నం సంతోష్, వైనాల శ్రీనివాస్ పాసిగంటి రవీందర్ ఎలామద్రి సుమన్ ఎలాగోండ కోటేశ్వరరావు మహేందర్ నరేష్ రాజు పర్లపెల్లి భద్రయ్య బుట్టి ఉపేందర్ సాద లక్ష్మణ్ కట్కూరి రాజేందర్ కానుగుల కొమురయ్య ఎండీ అలీ పాషా నల్ల అశోక్ పోషాల అరవింద్ మేదరి సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేలను అసెంబ్లీకి రానీయకుండా అరెస్టులు చేయడం సిగ్గుచేటు



**నర్సంపేట, సెప్టెంబర్ 7 (పీపుల్స్ డైరీ) :** వర్షాకాల అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీలోకి రానీయకుండా అడ్డుకొని అక్రమంగా అరెస్టు చేయడం నిరసిస్తూ నర్సంపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకట నారాయణ ఆధ్వర్యంలో వరంగల్ రోడ్డు కూడలి అమరవీరుల స్తూపం దగ్గర రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను అసెంబ్లీ వేదికగా చర్చించేందుకు టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు శాసనసభలోకి వెళుతుంటే రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని అరెస్టు చేయడానికి ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని అన్నారు. రాహుల్ గాంధీ బ్లాక్ టీషర్టుతో పార్లమెంటు సమావేశంలో హాజరైతే ఒక పద్ధతి టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు నిరసనకు గుర్తుగా బ్లాకు టీ షర్టులతో శాసనసభలో పాల్గొనడానికి వస్తే ఒక పద్ధతి అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లంపేటలో నకిలీ బిల్లులతో నిధుల గోల్‌మాల్



**మంచిర్యాల సెప్టెంబర్ 7 పీపుల్స్ డైరీ) :** మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం మల్లంపేట గ్రామపంచాయతీలో గ్రామాభివృద్ధికి కేటాయించిన ప్రజాధనం భారీగా దుర్వినియోగమైందంటూ గ్రామస్తుడు కొండ్రా సుదర్శన్ ఆధారాలతో ఆరోపించారు. గ్రామంలో జరిగిన నిధుల ఖర్చులపై సమాచార హక్కు చట్టం ద్వారా రికార్డులు సాధించగా, పంచాయతీ చూపించిన వ్యయంలో ఒక్క అధికారిక జీఎస్టీ లేదా టాక్స్ బిల్లు కూడా లేకపోవడం, కేవలం చేతిరాత కాగితాలనే బిల్లులుగా సృష్టించడం అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. ఈ విషయమై వార్డు సభ్యులను వివరణ కోరగా, తమకు సమాచారం లేకుండానే తీర్మానాలు రాస్తూ, మినిట్స్ బుక్‌లో ఖాళీలు వదిలి తమకు అనుకూలంగా వివరాలు నమోదు చేసుకుంటున్నారని విచారం వ్యక్తం చేశారు. అలాగే కొనుగోలు చేసిన సామగ్రికి సంబంధించిన స్టాక్ రిజిస్టర్, ఎంబీ రికార్డులను చూపించకుండా దాచిపెట్టి ప్రజాధనాన్ని పక్కదారి పట్టించారని సుదర్శన్ తెలిపారు. గ్రామాభివృద్ధికి ఉపయోగపడాల్సిన నిధులను నకిలీ బిల్లులతో కాజేసిన సర్పంచ్, బాధ్యులపై ప్రత్యేక విచారణ జరిపి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించినట్లు కొండ్రా సుదర్శన్, వార్డు సభ్యులు మరియు గ్రామ పెద్దలు తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధానోత్సవం



**దుగ్గొండి, సెప్టెంబర్ 7 (పీపుల్స్ డైరీ) :** జడ్పీహెచ్ఎస్ దుగ్గొండి పాఠశాలలో దుగ్గొండి మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారి ఎస్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది .ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దుగ్గొండి తహసిల్దార్ సమ్మక్క హాజరై మాట్లాడుతూ అన్ని వృత్తుల కెల్లా పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని, మీరు సమాజానికి, విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని అవార్డు స్వీకరించిన వారు ఇంకా బాగా పనిచేసి విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అనంతరం ఉపాధ్యాయులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ రామస్వామి ఉపాధ్యాయ సంఘం బాధ్యులు పిఆర్టియు అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు పొగాకు అచ్చయ్య, వాంకుడోత్ వీరన్న, టిపియుఎస్ అధ్యక్షులు రామకృష్ణ,ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్,టీఎస్ యుటిఎఫ్ బాధ్యులు వేముల మహేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్న కాంగ్రెస్



**మొగుళ్ళపల్లి, సెప్టెంబర్ 7 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో మండల నోడల్ అధికారికి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతిరావు ఆధ్వర్యంలో. 420 మోస పూరితమైన హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రజలకు బాకీ పడ్డ పథకాలను అమలు చేయాలని దాదాపు 200 మందితో బాకీ కార్డ్ ద్వారా వినతి పత్రం అందజేయడం జరిగింది. సోమవారం శాసనసభ లోపలికి పోనీయకుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ మొగులపల్లి మండల కేంద్రంలో భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి సూచనల మేరకు. మండల పార్టీ అధ్యక్షులు బల్గూరి తిరుపతిరావు ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ రాస్తారోకో నిర్వహించారు. మొగులపల్లి మండల కేంద్రంలో బైఠాయించిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వానికి, పోలీసుల వైఖరికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు బల్గురు తిరుపతిరావు, మాజీ జెడ్పిసి జోరుక సదయ్య, చిట్యాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్ మాట్లాడుతూ. మోసపూరిత వాగ్దానాలతో ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, తమ అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి, పక్కదారి పట్టించేందుకే ఇటువంటి డ్రామాలకు తెరలేపుతున్నారని మండిపడ్డారు. ప్రజాప్రతినిధులను, బీఆర్ఎస్ నాయకులను అసెంబ్లీకి రానీయకుండా అడ్డుకున్నంత మాత్రాన తమ పోరాటం ఆగిపోదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలనా విఫలాలను నిరంతరం ప్రజాక్షేత్రంలోనే ఎండగడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, నైనకంటి ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, బత్తిని శ్రీహరి గౌడ్, దానబోయిన రాములు, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఎన్నికల హామీలను వెంటనే నెరవేర్చాలి

**ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన భారత రాష్ట్ర సమితి నాయకులు**

**మహబూబాబాద్, సెప్టెంబర్ 7 (పీపుల్స్ డైరీ) :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరుతూ మహబూబాబాద్ ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ కు మాజీ మంత్రులు, మాజీ ప్రజాప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు డిఎస్ రెడ్యానాయక్, సత్యవతి రాథోడ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత, మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్, మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బిందు తదితర భారత రాష్ట్ర సమితి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డోర్నకల్ మాజీ శాసనసభ్యులు డిఎస్ రెడ్యానాయక్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ నిధుల విషయంలో తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. భారత రాష్ట్ర సమితి పార్టీకి చెందిన సర్పంచ్ లు ఉన్న గ్రామాల్లో కావాలనే ఉపాధి హామీ నిధులను విడుదల చేయడం లేదని, కాంగ్రెస్ వారికి అనుకూలంగా తీర్మానాలు ఇవ్వాలని భారత రాష్ట్ర సమితికి చెందిన సర్పంచ్ లను బెదిరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్‌గా మీరు ఈ విషయాన్ని స్వయంగా పరిశీలించి సర్పంచ్ లకు న్యాయం చేయాలని ఆయన కలెక్టర్ ను కోరారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలు, రైతు భరోసా, రుణమాఫీ, కళ్యాణ లక్ష్మీ, ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు వంటి పథకాలను వెంటనే అమలు చేయాలని వినతిపత్రంలో కోరారు.



## 420 హామీలపై ప్రజావాణి సమర భేరి

**వెయ్యి రోజులు గడిచినా హామీల అమలేది?**

**ఆత్మకూరు, సెప్టెంబర్ 7(పీపుల్స్ డైరీ) :** ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులు గడిపిందని ఆత్మకూరు మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి విమర్శించారు. సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు గ్యారంటీల్లోనూ అన్ని హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆరోపించారు. హామీలన్నింటినీ అమలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జగన్మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, సమన్వయ కమిటీ సభ్యులు కాంతాల కేశవరెడ్డి, బొళ్లబోయిన రవియాదవ్, సావురే రాజేశ్వరరావు, సర్పంచులు తడుక నీరజ--శ్రీనివాస్, మందపెల్లి మరియ--ప్రసాద్, వేముల నవీన్, ఆయా గ్రామాల బీఆర్ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



## ఆరు గ్యారంటీలు 420 హామీలను వెంటనే అమలు చేయాలి

**నర్సంపేట, సెప్టెంబర్ 7 (పీపుల్స్ డైరీ) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 1000 రోజులు అయిన సందర్భంగా బిఆర్ ఎస్ పార్టీ ఇచ్చిన రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ రాష్ట్ర రైతు డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి రేవంత్ ప్రభుత్వం గద్దనెక్కిందని వాటి అమలుకు వెయ్యి రోజులు గడిచిన ఒక్క హామీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు నల్ల మనోహర్ రెడ్డి మాజీ డివిజన్ కోఆర్డినేటర్ తక్కలపల్లి రవీందర్రావు డివిజన్ నాయకులు డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి రాష్ట్ర మాజీ ఖనిజాభివృద్ధి సంస్థ డైరెక్టర్ నాడెం శాంతి కుమార్ బిఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, కౌన్సిలర్ శివరాత్రి స్వామి నవీన్ నాయక్ మాజీ కౌన్సిలర్ నాగిశెట్టి ప్రసాద్ దార్ల రమాదేవి పెండెం వెంకటేశ్వర్లు గందె చంద్రమౌళి యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు రాయుడి దుష్యంత రెడ్డి క్లస్టర్ నాయకులు రాంప్రసాద్ కుమారస్వామి వార్డు అధ్యక్షులు మోతే తిరుపతిరెడ్డి బీరం నాగిరెడ్డి పైసా ప్రవీణ్ మాదాసి ప్రవీణ్ మండల కుమారస్వామి సాలయ్య మంద ప్రసాద్ భాస్కర్ మహిళా నాయకులు విజయ రాణి స్వరూప నాయకులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## అరెస్టులతో 'ఫీజు బకాయి బీజేపీ లడాయి' పోరాటాన్ని ఆపలేరు



**కేసముద్రం, సెప్టెంబర్ 7 (పీపుల్స్ డైరీ) :** రాష్ట్రంలోని విద్యార్థి లోకం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై మండిపడుతూ, బీజేపీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపునిచ్చిన 'మహా ధర్నా' (ఛలో ఇందిరాపార్క్) మరియు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకుని నిర్బంధాలకు తెరలేపింది. శాంతియుతంగా నిరసన తెలపడానికి హైదరాబాద్ బయల్దేరుతున్న కేసముద్రం బీజేపీ నాయకులను పోలీసులు అక్రమంగా ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సోమవారం ఉదయం బీజేపీ కేసముద్రం మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ ఆధ్వర్యంలో నాయకులు తరలివెళ్తుండగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో పార్టీ ముఖ్య నాయకులు ముదిరెడ్డి ముదిధ రెడ్డి, మనిశెట్టి నాగయ్య, బానోత్ సంపత్, నూనావత్ గణేష్, పోలేపల్లి సంజీవ రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో దాదాపు రూ.15 వేల కోట్ల ఫీ రీయింబర్స్‌మెంట్ బకాయిలను నిలిపివేసి 40 లక్షల మంది విద్యార్థుల ఉన్నత చదువులను కాంగ్రెస్ ప్రభుత్వం అగమ్యగోచరంగా మార్చిందని మండిపడ్డారు. పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే వివాదాస్పద జీవో 97ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పోలీసుల నిర్బంధాలు, అక్రమ అరెస్టులతో బీజేపీ పోరాటాన్ని ఆపలేరని, 'ఫీజు బకాయి -- బీజేపీ లడాయి' నినాదంతో విద్యార్థులు, తల్లిదండ్రుల పక్షాన బకాయిలు విడుదలయ్యే వరకు ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

## అక్రమ అరెస్టులతో మా గొంతు నొక్కలేరు



**నర్సంపేట, సెప్టెంబర్ 7 (పీపుల్స్ డైరీ) :** కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్న బీజేపీ నాయకులు, కార్యకర్తల గొంతు నొక్కేందుకు అక్రమ హౌస్ అరెస్టులకు పాల్పడటం అప్రజాస్వామిక చర్య అని బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారు మాట్లాడుతూ, 1975లో ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ పైనే తిరగబడిన చరిత్ర మాది. బీజేపీ నాయకులు, కార్యకర్తలను అక్రమంగా హౌస్ అరెస్టులు చేయడం సిగ్గుచేటని అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రామచందర్ రావు పిలుపు మేరకు చేపట్టిన "చలో హైదరాబాద్" కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు వరంగల్‌లో తన స్వగృహంలో తనను నర్సంపేట నియోజకవర్గం లోని బిజెపి నాయకులను అక్రమంగా హౌస్ అరెస్ట్ చేయడం తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ దౌర్జన్యానికి, అహంకారానికి పరాకాష్ట అని అన్నారు. రాజ్యాంగం కల్పించిన నిరసన హక్కును రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాలరాయలేదని, ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాడుతున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలను అడ్డుకోవడం సరికాదని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన నిరసన హక్కును రేవంత్ రెడ్డి ఆపలేరు. పోలీసులతో అక్రమ నిర్బంధాలు చేయించొచ్చు.. కానీ ప్రజా సమస్యలపై బీజేపీ చేస్తున్న పోరాటాన్ని మాత్రం ఆపలేరు అని డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి స్పష్టం చేశారు.

## విద్యార్థుల పక్షాన బీజేపీ పోరాటం



**చిట్యాల, సెప్టెంబర్ 7 (పీపుల్స్ డైరీ) :** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.11 వేల కోట్లపైగా ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేసే వరకు బీజేపీ పార్టీ విద్యార్థుల పక్షాన పోరాటం చేస్తుందని వారికి అండగా నిలుస్తుందని బీజేపీ చిట్యాల మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు. ఫీజు బకాయిల పేరుతో విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం ఆటలాడుతోందని ఆయన విమర్శించారు. ఫీజు బకాయిల విడుదల కోసం భారతీయ జనతా పార్టీ చేపట్టిన ఫీజు బకాయి బీజేపీ బడాయి కార్యక్రమంలో భాగంగా సోమవారం చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు నాయకులను ముందస్తుగా అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామ్యం అన్నారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్ల కోసం బీజేపీ నిరంతరం పోరాడుతుందని ప్రభుత్వం వెంటనే పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం అవసరమైతే మరో ఉద్యమానికైనా బీజేపీ సిద్ధంగా ఉంటుందని వెంకటేష్ గౌడ్ స్పష్టం చేశారు. అరెస్ట్ అయిన వారిలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సర్పంచ్ గొర్రె శేషి మండల ప్రధాన కార్యదర్శి మైధం శ్రీకాంత్ రాయిని శ్రీనివాస్ ఓదెల శ్రీహరి పిట్టల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుల అరెస్టులు అ అప్రజాస్వామికం



**ఆత్మకూర్, సెప్టెంబర్ 7 (పీపుల్స్ డైరీ) :** విద్యార్థుల పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు ఇచ్చిన 'ఛలో అసెంబ్లీ' పిలుపును అడ్డుకునేందుకు బీజేపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికమని బీజేపీ పార్టీ ఆత్మకూర్ మండల అధ్యక్షుడు ఉప్పుగళ్ల శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ 'ఫీజు బకాయి--బీజేపీ లడాయి' కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఆందోళనలను అణచివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. విద్యార్థుల ఫీజులు చెల్లించేందుకు నిధులు లేవని చెప్పే ప్రభుత్వం.. బీజేపీ నాయకులను అరెస్టు చేసేందుకు మాత్రం పోలీసు బలగాలను సిద్ధం చేసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, విద్యార్థుల సమస్యలపై నిరసన వ్యక్తం చేయడం నేరమా? అని నిలదీశారు. ఫీజు బకాయిలపై సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం అరెస్టులతో ఉద్యమాన్ని అడ్డుకోవడం సరికాదన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ముందస్తు అరెస్టులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే విద్యార్థుల పక్షాన బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అరెస్టయిన వారిలో బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పుగళ్ల శ్రీకాంత్‌రెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు బలవంతుల రాజు, మాజీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం తదితరులు ఉన్నారు.

## పంటలను కాపాడటమే ప్రభుత్వ లక్ష్యం

**మంత్రిసీతక్క చొరవతో లక్నవరం ఆయకట్టు సాగునీటి విడుదల**



**గోవిందరావుపేట, సెప్టెంబర్ 7 (పీపుల్స్ డైరీ) :** వర్షాభావంతో సరిగా లేక లక్నవరం జలాశయం కింద ఇప్పటికే చిరుజల్లులతో వరినాట్లు వేసుకున్న రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న దృశ్యమంత్రి ధనసరి సీతక్క దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారితో మాట్లాడి లక్నవరం జలాశయం నుంచి సాగునీటిని విడుదల చేయడం జరిగిందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకట కృష్ణ తెలిపారు. మంత్రి సీతక్క ఆదేశాలు, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు అధికారులతో కలిసి రైతులతో సమావేశమై పంటల పరిస్థితిని తెలుసుకు తెలుసుకోవడం జరిగిందని అన్నారు, ఇప్పటికే నాట్లు వేసుకున్న పంటలు ఎండిపోకుండా అందుబాటులో ఉన్న నీటిని రైతులందరికీ సమన్యాయంగా అందించేలా చర్యలు తీసుకున్నామని రైతులకు హామీ ఇచ్చారు. రైతుల సమస్యను వెంటనే పరిష్కరించేందుకు స్పందించిన మంత్రి సీతక్కకు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్ , జిల్లా అధికార యంత్రాంగానికి పాలడుగు వెంకటకృష్ణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ.ఈ. కె. నారాయణ, డి.ఈ.ఈ. పి. రవీందర్ రెడ్డి, వ్యవసాయ అధికారి కె. జితేందర్ రెడ్డి, పసర ఎస్సై తాజుద్దీన్, ఎ.ఈ.ఈ. బి. గోవర్ధన్ పాటు గోవిందరావుపేట మండల రైతులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల అరెస్టులకు నిరసనగా**

## ఇల్లందులో ఆగ్రహ జ్వాలలు



**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) సెప్టెంబర్ 7 (పీపుల్స్ డైరీ) :** అసెంబ్లీ వర్షాకాల సమావేశాలకు నల్ల టీ-షర్టులతో హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సిద్దిపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్‌రావు తదితరులను అరెస్టు చేయడం, మహిళా ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిల పట్ల పోలీసులు అనుచితంగా వ్యవహరించారంటూ బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు నిరసనగా ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ హరిప్రియ నాయక్, బీఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యుడు దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో సోమవారం ఇల్లందు కొత్త బస్టాండ్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు, నల్ల జెండాలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా హరిప్రియ నాయక్, దిండిగాల రాజేందర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో చేసిన వైఫల్యాలను అసెంబ్లీ వేదికగా ప్రజల తరఫున ప్రశ్నించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మహిళా ప్రజాప్రతినిధుల పట్ల ప్రభుత్వం, పోలీసులు వ్యవహరించిన తీరు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. గతంలో రాహుల్ గాంధీ నల్ల దుస్తులతో పార్లమెంట్ సమావేశాలకు హాజరైన విషయాన్ని ప్రస్తావిస్తూ.. ప్రతిపక్ష పార్టీ ప్రజాప్రతినిధులు నిరసన వ్యక్తం చేస్తే ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. మహిళా సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా ప్రజాప్రతినిధుల పట్ల పోలీసులు అనుచితంగా వ్యవహరించారని ఆరోపించారు. కార్యక్రమంలో ఎస్ రంగనాథ్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ అజ్మీర బావ్ సింగ్ నాయక్, జబ్బర్, శీలం రమేష్, ఎస్.కె అబ్దుల్ నబి, రాచపల్లి శ్రీను సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడమే ప్రధాన లక్ష్యం

## క్షేత్ర స్థాయిలోని ప్రతి సమస్యను ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పరిష్కరిస్తాం - జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ శ్రీ దేవసేన



**ఖమ్మం, సెప్టెంబర్ 7 (పీపుల్స్ డైరీ) :** ప్రతి అర్హత కలిగిన పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడమే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ ఎ.శ్రీ దేవసేన తెలిపారు. ఖమ్మం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం ఎస్ఐఆర్ కార్యక్రమంపై జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ ఎ.శ్రీ దేవసేన, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ ఎ.శ్రీ దేవసేన మాట్లాడుతూ... అర్హత కలిగిన ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ ప్రతి అధికారికి అత్యున్నత ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి ఇప్పటివరకు ఎటువంటి ప్రధాన సమస్యలు గుర్తించలేదని తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజలు, ఓటర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, సందేహాలను రాజకీయ పార్టీల ప్రతినిధుల ద్వారా తెలుసుకోవడమే ఎన్నికల సంఘం ఉద్దేశ్యమని పేర్కొన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎప్పుడైనా తనను సంప్రదించి సమస్యలను తెలియజేయవచ్చని, చిన్న సమస్య అయినప్పటికీ ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హత లేని ఓటర్లను తొలగించడంతో పాటు, అర్హత కలిగిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు ఉండేలా చూడటమే ఎస్ఐఆర్ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన ధృవపత్రాల్లో అవసరమైన ధృవ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందని, అధికారులు తమ స్థాయిలో ధృవ పత్రం సమర్పణ నుంచి మినహాయింపు ఇవ్వలేరని పేర్కొన్నారు. వివాహిత మహిళల విషయంలో పేర్ల మార్పులు, పేర్లలో అక్షర దోషాలు, ఇతర చిన్నపాటి క్లరికల్ తప్పిదాలను స్వీయ ప్రకటన ద్వారా సరిచేసుకునే అవకాశం ఉందని తెలిపారు. మిగిలిన అంశాల్లో ఎన్నికల సంఘం సూచించిన ధృవ పత్రాల్లో ఒకదాన్ని తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందని వివరించారు. ఎస్ఐఆర్ నోటీసులు అందుకున్న ఓటర్లకు అవసరమైన ధృవ పత్రాలపై రాజకీయ పార్టీలు అవగాహన కల్పించి, విచారణకు హాజరయ్యే సమయానికి సంబంధిత పత్రాలను సిద్ధంగా ఉంచుకునేలా సహకరించాలని కోరారు. రాజకీయ అనుబంధంతో సంబంధం లేకుండా ప్రతి అర్హత కలిగిన ఓటరుకు ఓటు హక్కు కల్పించేందుకు ఎన్నికల సంఘం అందరితో సమన్వయంతో పనిచేస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ... ఖమ్మం జిల్లాలో మొత్తం 12 లక్షల 43 వేల 781 మంది ఓటర్లు ఉన్నారని,ఇప్పటి వరకు ఒక లక్ష 75 వేల 858 మంది ఓటర్లకు నోటీసులు జెనరేట్ కాగా, ఒక లక్ష 36 వేల 787 నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 17 వేల 555 విచారణలు నిర్వహించామని తెలిపారు. ఎన్నికల సంఘం అనుమతించిన ధృవ పత్రాలపై ప్రతి ఓటరుకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అవసరమైన ధృవ పత్రాలు లేని ఓటర్లకు సంబంధిత ధృవ పత్రాలు పొందేందుకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారంలో వివరాలు ఉన్నప్పటికీ మ్యాపింగ్‌లో సమస్యలు ఉంటే విచారణ సమయంలో పరిశీలించి పరిష్కరిస్తామని పేర్కొన్నారు. పేర్లలో తప్పులు, ఇతర క్లరికల్ పొరపాట్లు, వివాహిత మహిళల విషయంలో పేర్ల మార్పులు వంటి అంశాలను బీఎల్ఓకు స్వీయ ప్రకటన సమర్పించడం ద్వారా సరిచేసుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎక్కడైనా ఉద్దేశపూర్వకంగా అవకతవకలకు పాల్పడినట్లు గుర్తిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియకు అన్ని రాజకీయ పార్టీలు ఇప్పటివరకు సహకరిస్తున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రారంభం నుంచే జిల్లా కలెక్టర్ ప్రజలకు, రాజకీయ పార్టీ లకు మంచి అవగాహన కల్పించారని తెలిపారు. క్షేత్రస్థా యిలో ఎదురైన సమస్యలను పరిష్కరిస్తున్నారని పేర్కొన్నారు.



# సర్ నోటీసుల జారీ ప్రక్రియ మరో 5 రోజుల్లో పూర్తి : కలెక్టర్

**ఖమ్మం, సెప్టెంబర్ 7 (పీపుల్స్ డైరీ) :** ఎస్ఐఆర్ నోటీసుల జారీ ప్రక్రియను మరో 5 రోజుల్లో పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ తెలిపారు. రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా నోటీసుల జనరేషన్, జారీ, విచారణలు, డేటా నమోదు తదితర అంశాలను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. ఖమ్మం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతి, జనరేట్ చేసిన నోటీసులు, ఓటర్లకు నోటీసుల జారీ, నిర్వహించిన విచారణల వివరాలను సమీక్షించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ...ఎస్ఐఆర్ నోటీసుల జారీ ప్రక్రియను మరో 5 రోజుల్లో పూర్తి చేస్తామని, జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా గుర్తించిన 1.75 లక్షల ఓటర్లకు సంబంధించి ఇప్పటివరకు 1.40 లక్షల నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. మిగిలిన నోటీసుల జనరేషన్, సంబంధిత ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియను మరో ఐదు రోజుల్లో పూర్తి ఇప్పటి వరకు సుమారు 20 వేల విచారణలు పూర్తి చేసినట్లు తెలిపారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీవో ఎన్.శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ ఎం.ఏ.రాజు, డిటి అన్సారీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం: సతీష్ రెడ్డి



**పినపాక, సెప్టెంబర్ 07(పీపుల్స్ డైరీ) :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు సతీష్ రెడ్డి ఆరోపించారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయం ముందు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి, కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఈ బయ్యారం గ్రాస్ రోడ్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్నప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన అనేక హామీలు ఇంకా అమలుకు నోచుకోలేదని విమర్శించారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, విద్యార్థులు, పేదలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, పెండింగ్‌లో ఉన్న హామీలపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కోరారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు. హామీల అమలు కోసం బీఆర్ఎస్ ప్రజల తరఫున నిరంతరం పోరాడుతుందని తెలిపారు. జాబ్ క్యాలెండర్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విగ్రహాల తయారీ కేంద్రాన్ని సందర్శించిన ఎస్సై



**ఖమ్మం, సెప్టెంబర్ 7 (పీపుల్స్ డైరీ) :** వినాయక విగ్రహాల తయారీ, విక్రయ కేంద్రాలలో అవసరమైన అన్ని భద్రతా, రక్షణ చర్యలు చేపట్టాలని కారేపల్లి ఎస్సై గోపి సూచించారు. గణేష్ నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని కారేపల్లి క్రాస్ రోడ్‌లోని వినాయక విగ్రహాల తయారీ, విక్రయ కేంద్రాన్ని కారేపల్లి ఎస్సై సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు వినాయక విగ్రహాల తయారీ, విక్రయ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అవసరమైన అన్ని భద్రతా, రక్షణ చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, అవి నిరంతరం పనిచేసేలా చూడాలని, భద్రతా ప్రమాణాలను పాటించాలని సూచించారు.

# 'టీబీ ముక్త భారత్ అభియాన్' ఉచిత వైద్య శిబిరం



**కరకగూడెం, సెప్టెంబర్ 7 (పీపుల్స్ డైరీ) :** భారతదేశాన్ని క్షయ (టీబీ) రహితంగా తీర్చిదిద్దే సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'టీబీ ముక్త భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా, అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ పోలేబోయిన రాణి,సెక్రటరీ కొమరశీ సాంబ శివ రావు ప్రారంభించారు. మొబైల్ ఎక్స్-రే ద్వారా ఉచిత పరీక్షలు కరకగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రవి తేజ ఆధ్వర్యంలో ఈ శిబిరం కొనసాగింది. అత్యాధునిక డిజిటల్ మొబైల్ ఎక్స్-రే యూనిట్ ద్వారా పంచాయతీ పరిధిలోని మొత్తం 77 మందికి ఛాతీ ఎక్స్-రే పరీక్షలు నిర్వహించారు. ఇందులో ప్రాథమికంగా 10 మందికి టీబీ అనుమానిత లక్షణాలు ఉన్నట్లు గుర్తించారు. అనుమానిత లక్షణాలు కనిపించిన వారికి తదుపరి పరీక్షలు ఉచితంగా నిర్వహించి, మందులు, పూర్తి వైద్య సేవలు అందిస్తామని వైద్యులు తెలిపారు. అంతేకాకుండా 'నిక్షయ్ పోర్టల్' ద్వారా రోగులకు పౌష్టికాహారం కొరకు ప్రభుత్వం ప్రతి నెలా రూ. 1,000 ఆర్థిక సాయం కూడా నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తుందని వివరించారు. మిగతా గ్రామాల్లో కూడా త్వరలో మొబైల్ ఎక్స్-రే క్యాంపులు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ రవితేజ తెలిపారు. కార్యక్రమంలో ఏచ్ఈవో కృష్ణయ్య మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ రమాదేవి,ఏఎన్ఏఓ విజయ లక్ష్మి,హెల్త్ అసిస్టెంట్ నరసింహ రావు ఆశలు, టీబీ అలెర్ట్ ఇండియా కమ్యూనిటీ మొబైలైజర్ కిరణ్, ఎక్సరే టెక్నీషియన్ సాయి, జలీల్, ఎన్టీఈపి కీ స్టాఫ్ పాల్గొన్నారు.

# కనీస వేతనాల సలహా మండలిలో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలి

## సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ




**ఇల్లందు, సెప్టెంబర్ 7 (పీపుల్స్ డైరీ) :** కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్ర కనీస వేతనాల సలహా మండలిలో సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ వంటి ప్రధాన కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించకపోవడం కార్మిక హక్కులను కాలరాయడమేనని సీఐటీయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ అన్నారు. కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న సీఐటీయూకు సలహా మండలిలో ప్రాతినిధ్యం కల్పించకపోవడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. ప్రభుత్వం, యాజమాన్యాలకు అనుకూలంగా ఉండే సంఘాలకు మాత్రమే ప్రాతినిధ్యం కల్పించడం సరికాదన్నారు. సీఐటీయూతో పాటు ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీలకు కూడా కేంద్ర కనీస వేతనాల సలహా మండలిలో ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో అబ్దుల్ నబీ మాట్లాడారు. కార్యక్రమంలో బద్రు, కామకోటేశ్వరరావు, సీహెచ్. వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, జీవన్‌లాల్, పాసి, ఎం.డి. బషీర్, ఎస్. విజయ్‌కుమార్, సాయిలు, సైదులు, వేణు, కొర్లపాటి దాసు, కడారి వెంకట్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ఎస్‌జిఎఫ్ క్రీడలు ప్రారంభం



**ఏన్కూరు, సెప్టెంబర్ 7 (పీపుల్స్ డైరీ) :** ఏన్కూరు మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలు ఈ నెల 8,9 తేదీల్లో స్థానిక గురుకుల పాఠశాల క్రీడా మైదానలో నిర్వహించనున్నట్లు ఎంఈఓ వాసవి దేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 8వ తేదీ బాలికలకు, 9వ తేదీ బాలుర కు వేర్వేరుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కబడ్డీ, వాలీబాల్, ఖో ఖో, అథ్లెటిక్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు క్రీడల్లో పాల్గొనాలని ఆమె కోరారు.

# కస్తూర్బా బాలికల పాఠశాలను సందర్శించిన ఎంపీడీఓ శ్రీనివాస్



**కరకగూడెం, సెప్టెంబర్ 07,(పీపుల్స్ డైరీ) :** కరకగూడెం మండలం బట్టుపల్లి గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఎంపీడీఓ పి. శ్రీనివాస్, ఏపీఎం సెర్ప్ బి.వినోద్ క్రాంతి సందర్శించారు. ఇటీవల విద్యార్థినులకు పంపిణీ చేసిన స్కూల్ యూనిఫామ్ నాణ్యత గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. యూనిఫామ్‌ల నాణ్యత బాగుందని విద్యార్థినులు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆహార భద్రత ప్రమాణాలు, మెనూ వివరాలు, సబ్జెక్టు వారీగా సిలబస్ పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతి విద్యార్థినులతో తరగతి గదిలో ప్రత్యేకంగా చర్చించి, మంచి లక్ష్యాలను ఎంచుకుని కష్టపడి సాధించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్ రావు, ఏపీఎం సెర్ప్ వినోద్ క్రాంతి,కేజీబీవీ ప్రత్యేక ఇంచార్జ్ అధికారి నసీమా, జూనియర్ అసిస్టెంట్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ గ్రామాలకు రహదారి లేక తీవ్ర ఇబ్బందులు

## అనారోగ్యంతో బాధపడుతున్న గిరిజనుడిని మంచంపై మోసుకొచ్చిన కుటుంబ సభ్యులు





**పినపాక, సెప్టెంబర్ 7(పీపుల్స్ డైరీ) :** మారుమూల ఆదివాసీ గ్రామాలకు సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పినపాక మండలంలోని సుందరయ్య నగర్ ఆదివాసీ గ్రామంలో చోటుచేసుకున్న ఘటన దీనికి నిదర్శనంగా నిలిచింది.గ్రామానికి చెందిన కోరం మంగయ్య అనే గిరిజనుడికి సోమవారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో ఒక్కసారిగా అనారోగ్య సమస్య తలెత్తింది. దీంతో రహదారి మొత్తం బురదమయంగా ఉండటంతో అతడిని ఆసుపత్రికి తరలించేందుకు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు మంచంపై కట్టి మోసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. గ్రామం నుంచి సుమారు రెండు కిలోమీటర్ల మేర రహదారి సౌకర్యం లేకపోవడంతో అతడిని మోసుకుంటూ జానంపేట గ్రామం వరకు తీసుకువచ్చినట్లు స్థానికులు తెలిపారు. అక్కడికి చేరుకున్న అనంతరం 108 అంబులెన్స్ రావడంతో మంగయ్యను వైద్య చికిత్స కోసం మణుగూరు తరలించినట్లు చెప్పారు. అనారోగ్యంతో ఉన్న వ్యక్తికి సకాలంలో వైద్యం అందించేందు కు అంబులెన్స్ గ్రామం వరకు చేరుకోలేని పరిస్థితి నెలకొనడం పట్ల గిరిజనులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల క్రితం కోరం మంగయ్య తల్లి కోరం సమ్మక్క మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

### పలుమార్లు అధికారులకు వినతులు

సుందరయ్య నగర్‌తో పాటు మారుమూల ఆదివాసీ గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించాలని గిరిజనులు గతంలో ఎన్నోసార్లు అధికారులను కోరినట్లు తెలిపారు. సమస్య పరిష్కారం కోసం తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి నిరసనలు కూడా చేపట్టినట్లు స్థానికులు గుర్తు చేస్తున్నారు. పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు అందజేసినా తమ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారి లేకపోవడం వల్ల కేవలం అనారోగ్య సమయంలోనే కాకుండా నిత్య జీవితంలోనూ అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని గిరిజనులు చెబుతున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత క్లిష్టంగా మారుతుందని, ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలు గ్రామానికి చేరుకోవడం కష్టంగా ఉంటుందని పేర్కొంటున్నారు.

### అత్యవసర సమయంలో ప్రాణాలపై ఆందోళన

అత్యవసర వైద్య పరిస్థితుల్లో ప్రతి నిమిషం కీలకమని, అలాంటి సమయంలో అంబులెన్స్ గ్రామానికి చేరుకోలేకపోతే రోగులను మంచాలపై మోసుకుంటూ ప్రధాన రహదారి వరకు తీసుకెళ్లాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా కోరం మంగయ్యను కూడా ఇదే విధంగా జానంపేట వరకు మోసుకెళ్లాల్సి వచ్చిందని తెలిపారు. గ్రామానికి అంబులెన్స్ వచ్చే ప్రాంతం వరకు రోగిని మోసుకెళ్లాల్సి రావడంతో వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు, గర్భిణులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### గిరిజనుల ప్రాణాలంటే లెక్కలేదా..?

**తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు మడివి రమేష్**

సరైన రహదారి లేని గ్రామాలు రాష్ట్రంలో చాలా ఉన్నాయని కనీస సౌకర్యాలు గిరిజనులు దూరంగా ఉన్నారని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు మడివి రమేష్ మండిపడ్డారు. గిరిజనుల ప్రాణాలు అంటే ప్రభుత్వానికి లెక్క లేదా అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాచలం ఐటిడిఏ పక్కనే ఉన్న గిరిజనుల బతుకులు మారడం లేదన్నారు. ఇసుక ర్యాంపులకు మాత్రం రహదారికి కంకర వస్తుంది కానీ గిరిజన గ్రామాలకు రాదా అని ప్రశ్నించారు. కాంట్రాక్టర్ల పై ఉన్న శ్రద్ధ ప్రభుత్వాలకు గిరిజనులపై లేదన్నారు. ప్రభుత్వ హాస్పిటల్లో అందుబాటులో ఉన్న రహదారి సౌకర్యం లేకపోవడంతో పాముకాటు తేలుకాటు వంటివి జరిగితే ఏం చేయాలో తెలియని పరిస్థితి ఉందన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT RATNA GRAPHICS, 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPP : POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013, PUBLISHED AT H.NO. 3-4-396, NEW RAYAPURA, HANAMKONDA, WARANGAL, TELANGANA - 506001.
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com

# అరణ్యంలో గర్జించిన ఆదివాసీలు



- ఐటీడీఏలు సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ కొనసాగించాలి
- ఏజెన్సీలో ఆదివాసీలకు ఉద్యోగ అవకాశాలు 100% కల్పించాలి
- 1/70, పెసా, అటవీ హక్కుల చట్టాలకు లోబడే అధికారులు పని చేయాలి
- ఆదివాసీ నిరుద్యోగ యువతకు ఏజెన్సీ డీఎస్సీ నిర్వహించాలి
- రాష్ట్రవ్యాప్తంగా ఐటిడిఏలను ముట్టడి చేస్తాం
- ప్రభుత్వం స్పందించకపోతే లక్షమందితో ప్రగతి భవనం ముట్టడి చేస్తాం
- తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు డా. మైపతి అరుణ్ కుమార్





**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 7(పీపుల్స్ డైరీ):** ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల హక్కులను, రాజ్యాంగబద్ధమైన చట్టాలను పరిరక్షించడంతో పాటు ఆదివాసీ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ నాయకులు తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఏటూరు నాగారంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి ఐటీడీఏ కార్యాలయం వరకు వేలాది సంఖ్యలో సోమవారం భారీ ర్యాలీ చేపట్టారు. ముందుగా అంబేద్కర్, కొమరం భీం విగ్రహాలకు పూలమాల వేసి, ఐటీడీఏ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం 29 శాఖలలో ఆదివాసీలకే 100% ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే డిమాండ్లతో కూడిన అర్జీని ప్రాజెక్ట్ అధికారి లెనిన్ వత్సల్ టొప్పోకు అందించారు.

ఈ సందర్భంగా తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా. మైపతి అరుణకుమార్ మాట్లాడుతూ.. ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లో రాజ్యాంగం కల్పించిన ప్రత్యేక రక్షణలు సమర్థవంతంగా అమలు కావాల్సిన అవసరం ఉందన్నారు. జీవో నెం. 3ను పునరుద్ధరించి, ఆదివాసీ ప్రాంతాల్లో స్థానిక ఆదివాసీల ఉద్యోగ, ఉపాధి హక్కులను కల్పించాలన్నారు. 1/70 చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి, గిరిజనేతరుల భూ దురాక్రమణలు, అక్రమ భూ బదలాయింపులను అరికట్టాలని కోరారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనే డిమాండ్‌పై సమగ్ర విచారణకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

ఐటీడీఏలను బలోపేతం చేసి, తగిన నిధులు, సిబ్బంది, మౌలిక సదుపాయాలు కల్పించి, ఐటిడిఏ పరిధిలోని అన్ని శాఖలను సమర్థవంతంగా పనిచేసేలా చేయాలన్నారు. 1/70 చట్టానికి సంబంధించి సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న అంశాల్లో ఆదివాసీల రాజ్యాంగ హక్కులను పరిరక్షించే విధంగా తెలంగాణ ప్రభుత్వం తగిన న్యాయపరమైన చర్యలు తీసుకోవాలి సూచించారు. గిరిజన ప్రాంతాల్లో 1/70, పీసా, అటవీ హక్కుల చట్టం తదితర రక్షణ చట్టాలను పకడ్బందీగా అమలు చేసి, గ్రామసభలకు పీసా చట్టం కల్పించిన అధికారాలను సంపూర్ణంగా అమలు చేయాలన్నారు. ఆదివాసీ నిరుద్యోగ యువత కోసం ప్రత్యేక డీఎస్సీ నిర్వహించి, ఐటిడిఏ పరిధిలోని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఆదివాసీలు సాగు చేస్తున్న అటవీ భూములపై సమగ్ర సర్వే నిర్వహించి, అర్హులైన ఆదివాసీలకు హక్కు పత్రాలు ఇవ్వాలని కోరారు. జీవో నెంబర్ 109 ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లో పోలీసు ఉద్యోగాల్లో ఆదివాసీలకు 75% రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో సాదా బైనామాకు సంబంధించిన జీవో నం. 76ను రద్దు చేయాలి. నిరుపేద ఆదివాసీలకు ఇంటి స్థలాలపై హక్కుపత్రాలు, పట్టాలు మంజూరు చేసి, తాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. గోదావరి వరదల వల్ల ప్రభావితమైన ఆదివాసీ కుటుంబాలకు సురక్షిత ప్రాంతాల్లో ఇంటి స్థలాలు కేటాయించి పునరావాసం కల్పించాలన్నారు. వలస వచ్చిన అర్హత కలిగిన ఆదివాసీ కుటుంబాల సమస్యలను చట్టప్రకారం పరిశీలించి, అర్హులకు కుల ధృవీకరణ పత్రాలు, అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కులు కల్పించాలని అన్నారు. తుడుందెబ్బ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఏటూర్ నాగారం, ఉట్నూరు, భద్రాచలం, మన్ననూరు నాలుగు ఐటీడీఏల ఎదుట “ఆదివాసి మార్చ్”ముట్టడి కార్యక్రమాలను సెప్టెంబర్ నెలలో చేపడుతుందని, ప్రభుత్వం స్పందించకపోతే అతి త్వరలోనే లక్ష మందితో ప్రగతి భవన్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సానుకూలంగా స్పందించి గిరిజనుల చట్టాల పరిరక్షణ కోసం కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ దృష్టికి సమస్యలను తీసుకువెళ్లి పరిష్కార దిశగా పని చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసం సుధాకర్, జాతీయ నాయకులు పోడేం బాబు, లక్ష్మయ్య, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి, ములుగు జిల్లా అధ్యక్షులు నల్ల బోయిన లక్ష్మణ్, రాష్ట్ర నాయకులు రేగ గణేష్, వివిధ జిల్లాల నాయకులు, పలు మండలాల నాయకులు, ఐదు వేల సంఖ్యలో ఆదివాసీలు పాల్గొన్నారు.



# నేతన్న టీవీ ‘బిగ్గెస్ట్’ సంబరం



- పద్మశాలి ప్రతిభకు పట్టం..
- చేనేతకు గౌరవం.. సమాజ సేవకు గుర్తింపు
- ఓరుగల్లు గడ్డపై ఘనంగా నేతన్న టీవీ బిగ్గెస్ట్ అవార్డ్స్--2026
- తొలి వార్షికోత్సవం సందర్భంగా అంగరంగ వైభవంగా అవార్డుల వేడుక..
- రాష్ట్ర నలుమూలల నుంచి తరలివచ్చిన ప్రముఖులు

**పీపుల్స్‌డైరీ-హనుమకొండ, :** ఓరుగల్లు గడ్డపై పద్మశాలి సమాజం, చేనేత రంగ ప్రతిభకు ఘనమైన గౌరవం దక్కింది. నేతన్న టీవీ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ‘నేతన్న టీవీ బిగ్గెస్ట్ అవార్డ్స్--2026’ వేడుక హనుమకొండ బీమారంలోని ఎస్‌వీఎస్ కాలేజీ ఆడిటోరియంలో ఆదివారం అట్టహాసంగా జరిగింది. స్వరాజ్ టీవీ సౌజన్యంతో నేతన్న టీవీ సీఈవో పులికంటి రాజేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ నలుమూలల నుంచి పద్మశాలి ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, సామాజిక నాయకులు, కళాకారులు, చేనేత కార్మికులు, పాత్రికేయులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

**చేనేతకు అండగా.. సమాజానికి బాసటగా**

ఏడాది కాలంగా నేతన్న టీవీ పద్మశాలి సామాజిక వర్గం, చేనేత కార్మికుల సమస్యలను ప్రజా వేదికపైకి తీసుకురావడంతో పాటు వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతోందని వక్తలు ప్రశంసించారు. పద్మశాలీల ఐక్యత, సామాజిక చైతన్యం, రాజకీయ అవగాహనతో పాటు చేనేత రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై నేతన్న టీవీ చేస్తున్న కృషిని వారు అభినందించారు. సమాజం కోసం పనిచేసిన వారిని గుర్తించి.. వారి సేవలకు సముచిత గౌరవం ఇవ్వాలనే లక్ష్యంతో ఈ అవార్డుల వేడుకను నిర్వహించడం విశేషం.

**‘నభూతో.. నభవిష్యతి’**

పద్మశాలి సమాజంలోని వివిధ రంగాల ప్రతిభావంతులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఇంత భారీ స్థాయిలో అవార్డులు అందించడం అభినందనీయమని ప్రముఖులు కొనియాడారు. ఈ స్థాయిలో జరిగిన అవార్డుల వేడుక ‘నభూతో.. నభవిష్యతి’ అన్న చందంగా నిలిచిందని పేర్కొన్నారు. కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి, పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్, తెలుగు అకాడమీ చైర్మన్ కూరపాటి వెంకటనారాయణ, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందకట్ల స్వామి, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమర్తపు మురళి, జాతీయ గుండు ప్రభాకర్,అఖిల భారత పద్మశాలి సంఘం మాజీ జాతీయ అధ్యక్షుడు ఈగ మల్లేశం, బీసీ సంఘం జాతీయ నాయకులు గుజ్జ సత్యం తదితరులు కార్యక్రమంలో పాల్గొని నేతన్న టీవీ కృషిని అభినందించారు. నేతన్న టీవీ మరింత అభివృద్ధి చెంది పద్మశాలి సమాజంతో పాటు చేనేత కార్మికుల సమస్యలకు వేదికగా నిలవాలని ప్రముఖులు ఆకాంక్షించారు. సామాజిక ఐక్యత, చైతన్యం కోసం నేతన్న టీవీ చేస్తున్న కృషి మరింత విస్తరించాలని సూచించారు.

**విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు: పులికంటి రాజేందర్**

నేతన్న టీవీ, స్వరాజ్ టీవీ సీఈవో పులికంటి రాజేందర్ మాట్లాడుతూ.. నేతన్న టీవీ బిగ్గెస్ట్ అవార్డుల కార్యక్రమానికి హాజరైన అతిరథ మహారథులు, పద్మశాలి రాష్ట్ర, జిల్లా నాయకులు, రాజకీయ ప్రముఖులు, పాత్రికేయ మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది

- ఆర్టీసీ ఈవీ ఆటోలు నడిపే ప్రసక్తే లేదు...
- హైదరాబాద్‌లో 18,700 ఆటోలకు రెట్రోఫిట్మెంట్ కోసం రూ.1.50 లక్షల చొప్పున ఆర్థిక సహాయం
- ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటుపై బిల్లు ప్రవేశపెడతాం
- ఆటో కార్మిక సంఘాల సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకట్ స్వామి





**హుస్నాబాద్ టౌన్ : (పీపుల్స్ డైరీ) సెప్టెంబర్ 7 :** రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లు, ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ,కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట్ స్వామి తెలిపారు. ఆటో కార్మిక సంఘాల ప్రతినిధులతో సచివాలయంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట్ స్వామి కీలక సమావేశం నిర్వహించారు.

ఆటో డ్రైవర్లు, కార్మిక సంఘాలు తమ సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకురాగా.. ఆయా అంశాలపై మంత్రులు, ఉన్నతాధికారులు సుదీర్ఘంగా చర్చించారు. గత ఆగస్టు 23న జరిగిన సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను కూడా సమీక్షించారు.

**ఈవీ ఆటోలపై తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు**

టీజీఎస్ఆర్టీసీ ద్వారా ఈవీ ఆటోలను ప్రవేశపెట్టి లాస్ట్ మైల్ కనెక్టివిటీ పాలసీ తీసుకురానున్నట్లు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం అలాంటి విధానంపై ఎలాంటి చర్చ జరగడం లేదన్నారు.

**ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు**

ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటుపై కార్మిక శాఖతో కలిసి ప్రాధాన్యతా ప్రాతిపదికన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఈ అంశాన్ని కేబినెట్‌లో చర్చించి శాసనసభలో ప్రవేశపెట్టేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

**ఆటో ఛార్జీల పెంపునకు సానుకూల నిర్ణయం**

2012 తర్వాత ఆటో ఛార్జీలను పెంచలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఆటో ఛార్జీలను పెంచేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రవాణా శాఖ అధికారులు, ఆటో కార్మిక సంఘాల ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేసి, సమగ్ర ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తారని చెప్పారు. ఎంత మేర ఛార్జీలు పెంచాలనే అంశాన్ని కమిటీ నిర్ణయించి ప్రభుత్వానికి సూచనలు చేస్తుందని, ఆ నివేదిక ఆధారంగా త్వరలో ఛార్జీల పెంపును అమలు చేస్తామని మంత్రి తెలిపారు.

**హైదరాబాద్‌లో 18,766 ఆటోలకు రెట్రోఫిట్మెంట్ కోసం ఆర్థిక సహాయం**

హైదరాబాద్ నగరంలో డీజిల్, పెట్రోల్ ఆటోల స్థానంలో పర్యావరణ హిత వాహనాలను ప్రోత్సహించాలనే ప్రభుత్వ ఆలోచన ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందులో భాగంగా ఆటోలను రెట్రోఫిట్మెంట్ చేసుకునేందుకు హైదరాబాద్ నగరంలోని సుమారు 18,700 ఆటోలకు ఒక్కో ఆటోకు రూ. 1.50 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఈ కార్యక్రమం కోసం వివిధ శాఖల సమన్వయంతో సుమారు రూ. 200 కోట్ల నిధులను ఖర్చు చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

**ఆటో డ్రైవర్లకు ప్రత్యేక బీమా పాలసీ పై**

ఆటో డ్రైవర్ల ప్రమాద, సహజ మరణ బీమా అంశంపై కార్మిక శాఖతో చర్చించి చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఆటో డ్రైవర్లతో పాటు ఇతర వర్గాలకు కూడా భరోసా కల్పించేలా ప్రత్యేక బీమా పాలసీని తీసుకురావడానికి ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోందని చెప్పారు. ప్రతి ఒక్కరికీ రక్షణ కల్పించేలా ఇందిరమ్మ పాలసీ తీసుకువచ్చే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు.

ఈ సమావేశంలో రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, కార్మిక శాఖ కార్యదర్శి దాసరి హరిచందన, అడిషనల్ కమిషనర్ రమేష్, జేటీసీలు చంద్రశేఖర్ గౌడ్, శివలింగయ్య, వెంకట రమణ, కార్మిక శాఖ అధికారులు, పోలీస్, ట్రాఫిక్ అధికారులు, వివిధ ఆటో కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# “తెలంగాణ రాజ్యాధికార పార్టీ” ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా దామళ్ళ సత్యం

ఖమ్మం, సెప్టెంబర్ 7 (పీపుల్స్ డైరీ) : తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్పి) ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా దామళ్ళ సత్యనారాయణ నియమితులయ్యారు. గత 20 ఏళ్లుగా క్రియాశీలక రాజకీయాల్లో కొనసాగుతున్న ఆయనకు వివిధ రాజకీయ, సామాజిక ఉద్యమాల్లో పనిచేసిన అనుభవం ఉంది. గతంలో బీఎస్పీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా, తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వహించారు. విద్యార్థి, సామాజిక, రాజకీయ రంగాల్లో చురుకైన పాత్ర పోషించిన ఆయనను తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నియమించడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. జిల్లాలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యలపై మరింత చురుగ్గా పనిచేస్తానని సత్యనారాయణ తెలిపారు.

**మల్లన్నకు కృతజ్ఞతలు..**

తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్నకు దామళ్ళ సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నిర్మాణానికి కృషి చేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు.





